**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 24 ఆదివారం, ఏప్రిల్ 28, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## ప్రజలు కేసీఆర్‌నే కోరుకుంటున్నారు: కేటీఆర్



హైదరాబాద్: రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే, తమను ఎవరెంత కించపరచినా కుంగిపోమని చెప్పు కొచ్చారు. ఎన్నో పోరాటాలతో, లక్ష్యంతో తెలంగాణ సిద్ధించిందని గుర్తు చేశారు. కాగా, నేడు బీఆర్ఎస? పార్టీ ఆవిర్భావ దినోత్సవం. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. అనంతరం, కేటీఆర్ మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్య ప్రక్రియలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత కేసీఆర్ పార్టీని ఏర్పాటు చేశారు. ఎన్నో పోరాటాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ కృషి చేశారు. కుట్రలు, ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని చూశారు. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని 2014లో ప్రభుత్వం వచ్చింది. ఎన్నో సమస్యల పరిష్కారం కోసం పార్టీ, ప్రభుత్వం రెండు పని చేశాయి. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రంలో మహారాష్ట్రలో కూడా పార్టీ విస్తరించింది. కానీ, దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. ఎవరెంత కించపరిచినా మేము కుంగిపోము. 24ఏళ్లలో మాకు ఇచ్చిన గౌరవం, అభిమానానికి ధన్యవాదాలు. వందల మంది రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు వదిలారు. మీ స్ఫూర్తితో మేము ముందుకు వెళ్తాము' అని వ్యాఖ్యలు చేశారు.

## 271 నామినేషన్ల తిరస్కరణ




హైదరాబాద్: లోక్‌సభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం రాత్రి ముగిసింది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల పరిధిలో మొత్తం 893 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 271 మంది అభ్యర్థుల నామినేషన్లను పరిశీలన అనంతరం అధికారులు తిరస్కరించారు. 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు 29తో ముగియ నుంది. తిరస్కరణకు కారణాలెన్నో: నామినేషన్ పత్రా ల్లోని అన్ని కాలమ్స్ పూరించాల్సి ఉండగా, కొందరు అభ్యర్థులు కొన్ని కాలమ్స్‌ను భర్తీ చేయకుండా వదిలివేయడం, పత్రాలపై కొన్నిచోట్లలో సంతకాలు చేయకపోవడం వంటి కారణాలతో చాలా మంది అభ్యర్థుల నామి నేషన్లను తిరస్కరించారు. లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని కనీసం 10 మంది ఓటర్లు స్వతంత్ర అభ్యర్థులను ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయాల్సి ఉంటుంది. కొందరు స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు కూడా ప్రతిపాదించకపోవడంతో వారి నామినేషన్లను సైతం జిల్లా ఎన్నికల అధికారులు తిరస్కరించారు.

**మాజీ ఎంపీ మందా జగన్నాథంకు షాక్**

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి బీఎస్పీ తరఫున మాజీ ఎంపీ మందా జగన్నాథం వేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఇటీవల అధినేత్రి మాయావతి సమక్షంలో బీఎస్పీలో చేరిన ఆయన ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే బీఎస్పీకి సంబంధించి బీఫాం అందజేయకపోవడంతో నామినేషన్ తిర్కరణకు గురైరేంది. నామినేషన్ పత్రాల్లో నో అబ్జెక్షన్‌పత్రం అందజేయకపోవడం, గడువులోగా సమర్పించాల్సి ఉన్నా సమర్పించకపోవడంతో నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. అయితే బీఎస్పీ తరఫున మరో అభ్యర్థి యోసేఫ్ నామినేషన్ దాఖలు చేయడంతో పార్టీ బీఫాంను అతనికి అందజేసింది.



## 400 స్థానాల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర: రేవంత్ రెడ్డి

400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరో పించారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 2025తో ఆరెస్సెస్‌ను స్థాపించి వందేళ్లవుతుందన్నారు. ఈలోగా భారత్‌ను రిజర్వేషన్ రహిత... హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందన్నారు. ఇందుకోసమే బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బలహీనవర్గాలపై మోదీ, అమిత్ షా సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఆరెస్సెస్ భావజాలం... మనువాదభావజాలం కోసం బీజేపీ 400 సీట్లు కోరుతోందని మండిపడ్డారు. రిజర్వేషన్లను రద్దు చేసి హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుటిలయత్నమన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే జనాభా లెక్క కావాలని... అందుకు కాంగ్రెస్ సిద్ధమన్నారు. కానీ ఏదో రకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ ప్రశ్నలకు మోదీ, అమిత్ షాలు సమాధానం చెప్పడం లేదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్ కూడా రిజర్వేషన్ల రద్దు అంశంపై మాట్లాడటం లేదన్నారు. జైల్లో ఉన్న బిడ్డ కోసం బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి, పోవాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు.

## తెలంగాణ సాధించిన వ్యక్తిని.. సీఎం రేవంత్ దూషించవచ్చా?: కేసీఆర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, తెలంగాణ సాధించిన వ్యక్తిని దూషి ంచవచ్చా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా కేసీఆర్ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి వ్యక్తి మళ్లీ దొరకరన్నారు. గురుకులాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ఆర్ఎస్ అని ప్రశంసిం చారు.ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నారని... కానీ రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందని విమర్శించారు. ఈరోజు శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందన్నారు. మనం మిషన్ భగీరథతో బ్రహ్మాండంగా ఇంటింటికి నీళ్లు అందించామన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ బోర్లు వేస్తున్నారని, నీళ్ల ట్యాంకర్లు వస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేకపోతోందని ప్రశ్నించారు. ఈరోజుకు తెలంగాణ పార్టీ పుట్టి 23 సంవత్సరా లయిందని... పిడికెడు మందితో ప్రారంభమైన పార్టీ తెలంగాణను సాధించిందన్నారు. తాను మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణను సాధించుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణ సాధించాక బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను కోడిపిల్లలను సాకుకున్నట్లు అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. పాలమూరును బాగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఇక్కడి వరికోతలు, ధాన్యపురాశులు చూస్తే తనకు ఆనందం కలిగిందన్నారు.



## 'ఇండియా' కూటమి ప్లాన్ ఇదే: ప్రధాని మోదీ

మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ నాయకత్వం లోని ఇండియా కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిం చారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అనేది ఇండి యా కూటమి ప్లాన్ అని ఎద్దేవా చేశారు. అందుకు కర్ణాటక నమూనానే నిదర్శనం అని అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్య రెండున్నరేళ్ల చొప్పున పంచారని ప్రధాని మోదీ వివరించారు. ఇదే విధానాన్ని ఇండియా కూటమి దేశమంతా అమలు చేస్తుందని ఎత్తిపొడి చారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి మూడంకెల సీట్లు కూడా రావని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేకపోయినా ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు పాలించాలన్న ఆలోచన మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలతో కాంగ్రెస్ దిగజారిపో యిందని మోదీ విమర్శించారు.



## జగన్ చేతులెత్తేశాడు... ఆ మేనిఫెస్టోలో ఏమీ లేదు: కోవూరు సభలో చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు జిల్లా కోవూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఇటీవలే టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల తరఫున ప్రచారం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ప్రశాంతి రెడ్డి పోటీ చేస్తున్నారు. కోవూరు సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ, ఈసారి ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం ఖాయం, సైకో జగన్ మోహన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. దానికితోడు ఇవాళ మేనిఫెస్టో అంటూ రాజీనామా కూడా చేసేశాడని, రాజకీయాలకు అస్త్రసన్యాసం చేశాడని ఎద్దేవా చేశారు. మన సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో వెలవెలబోయిందని, అందులో అసలేమైనా ఉందా అని ప్రశ్నించారు. యువతకు, రైతులకు, మహిళలకు ఏమైనా చెప్పాడా అని ప్రశ్నించారు. ఇక నా వల్ల కాదు, దోచుకున్నంత దోచుకున్నా, దాచుకున్నంత దాచుకున్నా... ఇప్పుడు చేతులెత్తేస్తున్నా అని చెప్పి చేతులెత్తేసిన వ్యక్తి జగన్ అని వ్యంగ్యం ప్రదర్శించారు. "ఇవాళ ప్రజాసేవ చేయాలని వచ్చిన వ్యక్తులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. సేవ ద్వారానే పేరు తెచ్చుకోవాలని వారు కోరుకున్నారు. కానీ ఇక్కడొక ఎమ్మెల్యే (నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి) ఉన్నాడు. తండ్రి చనిపోతే అతడ్ని నేనే ఎమ్మెల్యేగా చేశాను. ఆ విధంగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఈ నియోజకవర్గానికే ఒక సవాలుగా తయారయ్యాడు. ఆ సవాలుకు సరైన మెడిసిన్... ప్రశాంతి రెడ్డి గారు. రాజకీయం అంటే దోపిడీ అనేది జగన్, ప్రసన్నకుమార్ రెడ్డి సిద్ధాంతం. రాజకీయాలంటే సేవ, సమాజానికి మంచి చేయాలనేది వేమిరెడ్డి కుటుంబం సిద్ధాంతం.

## రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 లకు.. అమ్మ ఒడి రూ. 17 వేలకు పెంపు.. వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేసిన జగన్!



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ శనివారం పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. మళ్లీ గెలిపిస్తే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేయబోయే కార్యక్రమాలను, చేపట్టబోయే సంక్షేమ పథకాల జాబితాను వెల్లడించారు. కిందటి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ జగన్ ప్రసంగించారు. పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రధాన హామీలను సంక్షిప్తంగా మీడియా లైవ్ లో జగన్ ప్రజలకు వివరించారు. పెన్షన్ రూ.3,500 (రెండు విడతల్లో) పెంపు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా అందిస్తున్న మొత్తాన్ని 8 విడతల్లో రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలకు పెంపు. అమ్మ ఒడి పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని 2 వేలు పెంచి రూ. 17 వేలు అందజేస్తామని హామీ. వైస్సార్ రైతు భరోసా రూ.16 వేలు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు. వైఎస్సార్ కాపు నేస్తం లబ్దిదారులకు ఇప్పుడిస్తున్న రూ.60 వేలను నాలుగు విడతల్లో రూ.1.20 లక్షలకు పెంచుతామని వెల్లడి. ఈబీసీ నేస్తం కింద ఇప్పుడిస్తున్న రూ. 45 వేల మొత్తాన్ని రూ.1.05 వేలకు పెంపు (నాలుగు దఫాల్లో). వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం.. అర్హులైన పేదవాళ్లకు ఇళ్లు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా, విద్యాకానుక పథకాల కొనసాగింపు. లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు.. రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా



# రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో

## స్టేట్ టిపిసిసి సోషల్ మీడియా మీటింగుకు హాజరైన నాంపల్లి టీపీసీసీ సోషల్ మీడియా టీం

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 27శుక్రవారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నివాసంలో జరిగిన స్టేట్ టీపీసీసీ సోషల్ మీడియా మీటింగ్ కు హాజరైన నాంపల్లి కేంద్రంలోని వివిధ గ్రామాల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేర్లు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలని. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ రావడానికి కీలకపాత్ర పోషించిన సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం 2018 డిసెంబర్ ముందు రైతులు తీసుకున్న అరుణాలను మనకు చీమల విప్లమైందని సుమారు తొమ్మిది వేల కోట్ల పద్నాలుగు లక్షలమందికి మోసం చేసి ఐదు సంవత్సరాలలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ రెడ్డి అన్నాడు.లినాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి నాంపల్లి మండల సోషల్ మీడియా టీంకు కృతజ్ఞతలు తెలిపాడు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా అనేది చాలా కీలకమని రానున్నా రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఎంతో అండగా ఉంటూ పార్టీని బలోపాతం చేసే క్రమంలో మీరందరూ కీలక పాత్ర పోషించాలని ఆశిస్తూ అందరికీ కుదర కృతజ్ఞతలు తెలుపుతూ అందరం సమిష్టితో ముందుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీకి కృషి చేద్దామని రవీందర్ రెడ్డి అన్నాడు



# సమయపాలన పాటించని రెవెన్యూ సిబ్బంది? ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న వైనం?

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 27, (పాపన్నపేట )రేవెన్యూ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10.30 గంటలకే విధులకు హాజరు కావాల్సి ఉండగా గంటల తరబడి ఆలస్యంగా వస్తున్న పట్టించుకునే వారే లేరు. కార్యాలయం బాసే ఆలస్యంగా వస్తుండటంతో సిబ్బంది వారినే అనుసరిస్తున్నారు. తరచూ విధులకు ఆలస్యంగా వెళ్తుండటంతో కార్యాలయాల వద్ద ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు. తహసీల్దార్ కార్యాలయానికి మధ్యాహ్నం 11.44 గంటల వరకు అధికారులు, సిబ్బంది విధులకు హాజరు కాలేదు. కుర్చీలు ఖాళీగా కనిపిస్తూ దర్శనమిచ్చాయి. ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినా వారి సమస్యలు వినేవారు లేకపోవడంతో చేసేదేమీ లేక నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు. మధ్యాహ్నం 12 అవుతున్న మండల రెవెన్యూ కార్యాలయం ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగులను సస్పెండ్ చేయాలని పాపన్నపేట మండలప్రజలు పై అధికారులను కోరుకుంటున్నారు.

# గ్యారంటీల పేరిట మోసం? కాంగ్రెస్ ప్రభుత్వం?

## రామతీర్థం మాజీసర్పంచ్ బాబా గౌడ్



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 27, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం మాజీ సర్పంచ్ తన స్వగృహంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వాగ్దానాలను ప్రజలు విశ్వసించడం లేదని బాబా గౌడ్ అన్నారు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుతో ప్రజల్ని చెంప దెబ్బ కొట్టిందని విమర్శించారు 6 గ్యారంటీ ల పేరుతో తెలంగాణ ప్రజల్ని మోసం చేసిందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రచార యాత్రలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుతామని చెప్పిన పెన్షన్ డబ్బులు పెంచలేదని వాపోయారు జిల్లాలోని గ్రామాలకు రోడ్లు వేయిస్తామని అన్నారు అంతేకాకుండా ఎన్నికల ముందు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదని రైతు భరోసా అందరికీ రాలేదని ఆయన ఆరోపించారు



# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 27, (మెదక్) మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ముందుగా తెలంగాణ తల్లి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పార్టీ ప్రజాప్రతినిధులతో పార్టీ జెండాను ఆవిష్కరించారు జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, పార్టీ నాయకులు మల్లికార్జున్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రానున్న రాజకీయంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుంది

## మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కుమార్ మారేపల్లి







జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 27శుక్రవారం రోజు సీఎం నివాసంలో జరిగిన స్టేట్ టిపిసిసి సోషల్ మీడియాకు పార్లమెంట్, జిల్లా, అసెంబ్లీ, మండల, గ్రామ టిపిసిసి సోషల్ మీడియా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన బీజేపీ మతంతో ప్రజలను రెచ్చగెడుతుందనీ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తుందని ప్రజలు ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి భక్తి గుండెల్లో ఉండాలి దేవుడు గుడిలో ఉండాలని సోషల్ మీడియా అతి పెద్ద ప్లాట్ పారం అని కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ఇచ్చిన హామీలను ప్రజలోకి సోషల్ మీడియా తరపునా వాళ్లకు తెలియపారచాలి అన్నాడు.గత ప్రభుత్వం 2018 డిసెంబర్ 11న ముందు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయడంలో విఫలమైంది సుమారు తొమ్మిది వేల కోట్లు 14 లక్షల మంది రైతులకు చెల్లించకుండా మోసం చేసిందనీ ఐదు సంవత్సరాల్లో రుణమాఫీ చేయకుండా రైతులని మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి మంత్రి హరీష్ రావు ఇప్పుడు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారనీ ఐదు సంవత్సరాల్లో రుణమాఫీ చేయని సన్యాసి నేడు రాజీనామా చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మీద లేనిపోని ఆరోపణ చేస్తురాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలే అవుతుంది రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడనీ బీఆర్ఎస్ పార్టీ వాళ్లకు సోషల్ మీడియా వాళ్ళు తగిన బుద్ధి చెప్పాలని అన్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 రుణమాఫీ కచ్చితంగా చేస్తానని ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి అన్నాడు.అదే విధంగా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మారేపల్లి కుమార్ మాట్లాడుతూ నన్ను వేదికపై పిలిచిన నవీన్ పెట్టాం గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని సోషల్ చాలా చురుగ్గా పనిచేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకొచ్చే బాధ్యత సోషల్ మీడియాపై ఉంది ఈ కార్యక్రమానికి వచ్చేసిన మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ మండలాల గ్రామాల కోఆర్డినేటర్లకు ప్రతి ఒక్కరి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపాడు

# జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 27 ఏప్రిల్ తిప్పరపు సురేష్ కే.వి.పి.ఎస్.జిల్లా కార్యదర్శి.పదవ తరగతి పేపర్ మూల్యాంకనం విధులలో సెల్ ఫోన్ ఉపయోగించారని ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జనార్ధన్ రావు ఆ ఉపాధ్యాయులను తిరిగి పునర్ నియామకం చేపట్టే విషయంలో దళితుడైన వ్యాయామ ఉపాధ్యాయుడు పోతారవేన శ్రీనివాసులు నగునూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు కేటాయించకుండా వీణవంక పాఠశాలకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే.వి.పి.ఎస్) జిల్లా కార్యదర్శి తిప్పరపు సురేష్, జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కరీంనగర్ లో జిల్లా రెవెన్యూ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా టి.సురేష్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జనార్ధన్ రావు దళిత ఉపాధ్యాయుల పట్ల వివక్షత, పక్షపాత ధోరణి ప్రదర్శించాడని అన్నారు.దళిత ఉపాధ్యాయుడిని నగునూరు పాఠశాలకు పునర్ నియామకం చేపట్టకుండా వీణవంక పాఠశాలకు నియమించడం హేయమైన చర్య అని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జనార్ధన్ రావు ఉన్నత కులాల వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకొని, దళిత సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయుడు పోతారవేన శ్రీనివాస్ పట్ల పక్షపాత ధోరణి ప్రదర్శించారని తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్ధన్ రావు పై తగువిధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కే.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.



# కాంగ్రెస్ నాయకులు. బైండోవర్

ఎల్కతుర్తి ఏప్రిల్ 27 జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులను త్వరలో జరగబోయేపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి సంఘటనలు లా అండ్ ఆర్డర్ విఘాతం జరగకుండా ముందు జాగ్రత్తగా పలు సూచనలు చేసి స్థానిక ఎస్సై రాజు కుమార్ ఎలక్షన్ కోడ్ ఆంక్షలో ఉంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులను మండలంలోని తాహాసిల్దార్ జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్థానిక ఎస్సై రాజు కుమార్ వారి పోలీస్ బృందం ఆధ్వర్యంలో తహసిల్దార్ జాయింట్ సబ్ రిజిస్టర్ జగత్ సింగ్ ముందు హాజరు పరిచారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి.గొర్రె మహేందర్ పాక రమేష్ ఎర్రోళ్ల చైతన్య కుమార్ అంబాల రమేష్ కుర్ర చంద్రప్రకాష్ బి తిరుమతిరావు బి రవి లను బైండ్ ఓవర్ చేయడమైనది..



# యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా.పట్టించుకోని అధికారులు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 27:హుజూరాబాద్ శివారులో సర్వే నెం,496 లో అక్రమ మట్టి ( మొరం) రవాణా చేస్తున్న గానీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హుజూరాబాద్ శివారులో సిర్సపల్లి శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న గానీ అధికారులు చోద్యం చూస్తున్నారు.అనేక పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు చెలరేగి పోతున్నారని యదేచ్ఛగా వారి ఇష్టానుసారంగా మట్టి తరలిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు.మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని ఫిర్యాదులు చేస్తే అధికారులు తుతూ మంత్రంగా విచారణ జరుపుతున్నారని అధికారులు పట్టించుకోపోవడం వలన రాత్రింబవళ్ళు బయటి వెంచర్లకు మట్టి తరలిస్తున్నారని తహసీల్దార్ గారికి ఆర్. డి.వో (RDO) గారికి సమాచారం ఇచ్చినా చర్యలు లేవని అన్నారు.అదే విధంగా హుజూరాబాద్ పట్టణంలో 2418 సర్వే నెంబర్ అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు విచారణ జరిపి ప్రహరి గోడ ను కూల్చివేసినారని మళ్ళీ అట్టి గోడను అనుమతులు లేకున్నా మళ్ళీ నిర్మించినారని అధికారుల మాటలను సైతం బేఖాతరు తెలిపారు.అట్టి వెంచర్ మాస్టర్ ప్లాన్ ప్రకారం కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని అన్నారు.వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



# మాజీమంత్రి కుందూరు జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తీన్మార్ మల్లన్న,ఆంజనేయులు గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని వారి నివాసంలో మర్యాదగాపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు కుందూరు జానారెడ్డి మద్దతు తెలిపారు.

# త్రిముఖ పోరు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 27, (మెదక్)మెదక్ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో ప్రధానంగా త్రిముఖ పోరు రాజకీయం కొనసాగుతుంది బి ఆర్ఎస్,కాంగ్రెస్, పోటీ చేస్తున్న నాయకులకు మెదక్ తో అనుబంధం ఉండడంతో రాజకీయం వేడెక్కింది హైట్రిక్ సాధించాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా ఎలాగైనా గెలుపు తనదేనని బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు అంటున్నారు బీసీ బిడ్డను ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ప్రచారం చేస్తున్నారు



# మానవత్వం చాటుకున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు,ప్రస్తుత బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఔషపూర్ గ్రామ సమీపంలో బైక్ యాక్సిడెంట్ కావడంతో అటుగా వెళుతున్న తన కాన్వాయిని ఆపి సంఘటన స్థలంలో జరిగిన ప్రమాదం గురించి ఆరాధిసి వెంటనే ప్రధమ చికిత్స నిర్వహించి అంబులెన్స్ పిలిపించి ఉప్పల్లోని ప్రైవేట్ హాస్పిటల్ పంపించడం జరిగింది.ఇంత బిజీ షెడ్యూల్లో ఉన్న ఆపద సమయంలో ఆదుకున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కి అభినందనలు తెలిపారు.

# సమాజసేవే సంజీవని లక్ష్యం - డా. కృష్ణ






జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:27 దేవరకొండ పట్టణంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో నిర్మించిన సంజీవని ఆసుపత్రి యాజమాన్యం సేవ నిరథితో గత కొద్ది కాలంగా ఎంతో మంది పేద గర్భిణీ మహిళలకు ఉచితంగా కాన్పులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈరోజు సైదాబాద్ కు చెందిన చినిపిలి మౌనిక ఇద్దరు కవలపిల్లలకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు డా. కృష్ణను అభినందిస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యులు డా. కృష్ణ మాట్లాడుతూ పేదవాడికి ఆరోగ్యం అందని ద్రాక్షలా మారుతున్న కాలంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ ఆసుపత్రిలో ఉచితంగా కాన్పులు నిర్వహించడం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. అదేవిధంగా అత్యవసర వైద్యం కోసం దేవరకొండ ప్రాంతం నుండి హైద్రబాదుకు వెళ్ళే పేదలకు పూర్తిగా ఉచితంగా అంబులెన్సు సర్వీసు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఇక నుండి వెలకు వెల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా సాధారణ ఖర్చులతో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు సంజీవని ఆసుపత్రి కల్పిస్తుందని ప్రజలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవా నిరతితో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి తోటి వైద్యులు, యాజమాన్యం, వైద్య సిబ్బంది మద్దతు తెలుపు పేద ప్రజల పట్ల వారు చూపుతున్న ఔదార్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ కి తరలింపు

## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 27 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జనగామ నియోజకవర్గంకు భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ వెళ్తున్నారు.ఈ క్రమంలో ఘట్కేసర్ వద్ద రహదారి పై గాయపడిన ఓ ఇద్దరు దంపతులు అభ్యర్థి మల్లేష్ గారికి కనిపించారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వారిలో ఒకరిని రోడ్డు పక్క పడుకోబెట్టి బంధువులు దీనంగా రోధిస్తూ వాహనం కోసం ఎదురుచూస్తున్నారు.అయితే ఇదే సమయంలో ఆ దారిలో వెళుతున్న ఎంపీ అభ్యర్థి మల్లేష్ వారిని గమనించి,వెంటనే తన వాహనాన్ని ఆపారు.వారి వద్దకు వెళ్లి,జరిగిన ప్రమాద ఘటన తెలుసుకున్నారు. గాయపడిన వారిని కుటుంబ సభ్యులను ఓదార్చారు.వెంటనే స్థానిక 108 ఫోన్ చేసి గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించే విధంగా ఏర్పాట్లు చేసారు.ఆపన్నులను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే మల్లేష్ దాతృత్వం పట్ల స్థానికులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:27ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమావత్ నర్సింహ,మాజీ ఉప సర్పంచ్ చిన్న శ్రీను,,యాదవ చారి,కొండలు, తదితరులు పాల్గొన్నారు.





## విజయచంద్ర హాస్పిటల్ లో అతితక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు,శస్త్రచికిత్స

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి (ఏప్రిల్ 27)ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం శస్త్రచికిత్స చేయించుకోవాలంటే ఎంతో ఖర్చు అవుతున్న ప్రస్తుత తరుణంలో అతితక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలందించడానికి మహేశ్వరంమండలం కల్వకోల్ గ్రామానికి చెందినయువ వైద్యులు డాఎం ప్రవీణ్కుమార్, డా? స్రవంతి ముందుకు రావడం అభినందనియమని మాజీమంత్రి మహేశ్వరంఎమ్మెల్యే. పి.సబితా ఇంద్రా రెడ్డి అన్నారుశనివారం మన్సాన్ పల్లి చౌరస్తా వద్దవిజయచంద్ర హాస్పిటల్ ను ప్రారంబించారు. అనంతరం ఆమె మాట్లాడుతూకల్వకోల్ మాజీ ఉపసర్పంచిబొజ్జం చంద్రయ్య యాదవ్, కుమారుడుబొజ్జం ప్రవీణ కుమార్ కోడలుడా? స్రవంతిలు, 20 బెడ్లతో కూడినఆసుపత్రిని మహేశ్వరం ప్రజలకు అందుబాటులోకి తేవడం, ఒక నెల రోజులపాటు మండల ప్రజలందరికి ఉచితవైద్య పరీక్షలు నిర్వహిస్తారని, అన్నిరకాల వైద్యం అవసరమైన శస్త్రచికిత్సలుస్త్రీ వ్యాధులు, గైనక్ సమస్యల విషయంలోడబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా,పేదలందరికి వైద్య ఆరోగ్య సేవలందిస్తారని, మండల ప్రజల ఈ అన్నిఅవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విజయచంద్ర హాస్పిటల్ ప్రారంభోత్స వకార్యక్రమాలో . బి.జె.పి. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ ,ఆసుపత్రి నిర్వాహకులు మహిందర్ యాదవ్,కుండ వెంకటేష్ బి ఆర్ ఎస్ నాయకుడు. ఎ.రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సహజ సిద్ధ పద్ధతులతో కూరగాయలు సాగుతో అందరికీ ఆరోగ్యం

## ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య



జనసముద్రం న్యూస్ మునగాలజి సహజ సిద్ధ పద్ధతిలో కూరగాయల సాగుతో అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య తెలిపారు. శనివారం మునగాల మండల కేంద్రంలో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రోజు రోజుకు కూరగాయల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం పెరుగుతుందని, దీంతో రైతులకు పెట్టుబడులు పెరుగుతున్నాయాన్నారు. ఆ కూరగాయలు ఆహారంగా తీసుకోవడం వలన జబ్బుల పాలవుతున్నామన్నారు. ముఖ్యంగా చాప క్రింద నీరులా క్యాన్సర్ సోకుతుందన్నారు. కాబట్టి ప్రతి రైతు ఎలాంటి రసాయనాలు వాడకుండా మనకు అందుబాటులో లభించే సహజ సిద్ధ పద్ధతులతో సాగు చేయవచ్చన్నారు. నేల ఆరోగ్యంగా ఉండాలంటే పశువుల ఎరువు, జీవామృతం, ఘన జీవామృతం వాడాలని, కూరగాయలలో ఆశించే చీడ పీడల నివారణకు వేప గింజల ద్రావణం, నీమస్త్రం, దశ పత్ర కషాయం వాడి సమర్ధవంతంగా నివారించవచ్చన్నారు. దీంతో నాణ్యమైన పంట దిగుబడి వస్తుందని, మార్కెట్ లో అధిక ధర లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు పాపారావు, పుల్లయ్య పాల్గొన్నారు.



## మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి నల్లగొండ మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,నాయకులు దండెం ప్రభాకర్,అశోక్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,ఆలేటి రామ్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహనా కలిగి ఉండాలి

## జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య



జనసముద్రం న్యూస్ మునగాల ఏప్రిల్ 27క్షత్ర స్థాయి సిబ్బంది ఆయిల్ ఫామ్ సాగు పైన అవగాహనా కలిగి ఉండి తదుపరి రైతులకు సూచనలు, సలహాలు అందించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మండల పరిధిలో నీ మాధవరం నర్సీరి లో అయిల్ ఫామ్ సాగు పైన క్షేత్ర స్థాయి సిబ్బంది కి అవగాహనా సదస్సు ను నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆయన పాలుగొని మాట్లాడారు. ప్రభుత్వం 2024-25 సంవత్సరం లో జిల్లాకు విధించిన సాగు లక్ష్యం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. జిల్లలో నీటివసతి ఉన్నా రైతులను గుర్తించి అట్టి రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకునేలా చూడాలన్నారు. వరి పంటకు ప్రత్యామ్నాయం గా ఆయిల్ ఫామ్ సాగుచేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్,పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ వి శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ లు పి అశోక్, సాయి కుమార్, స్రవంతి, అకౌంటెంట్ వినాయక,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్,నరేష్, సైదిరెడ్డి, రమేష్, నాగరాజ్, తో పాటు పలువురు క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని కలిసిన డా.కోట రాంబాబు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 27, ఈరోజు ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన వంగూరి మహేష్ యాదవ్ నూతన గృహప్రవేశానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకూర జంగయ్య గౌడ్,వంగూరి ఐలయ్య యాదవ్,జంగయ్య యాదవ్,ఆమిదాల పాండు గౌడ్, కొలిచెలిమ బాలరాజు,కోల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



## శేరిపల్లి పెద్దమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:27దేవరకొండమండలంలోని శేరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ ఆనంతరం ఎమ్మెల్యే ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పి ఎ సి ఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బిక్కు నాయక్, సుభాష్ పాల్గొన్నారు.



## ఘనంగా 24వ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 27 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో తుంగతుర్తి మండల బి ఆర్ఎస్ ఆధ్యక్షులు తాటికొండ సీతయ్య జెండా ఆవిష్కరణ చేయగా గుండగాని రాములు గౌడ్ తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలవేశారు. అనంతరం మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా కెసిఆర్ చేసిన పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. కార్యకర్తలు సమన్వయంతో ఒకరినొకరు కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో.తునికి సాయిలు.గౌడిచర్ల సత్యనారాయణ మల్లెపాక వెంకన్న. తడకమళ్ల రవికుమార్ ఉప్పుల నాగమల్లు. గోపగాని శ్రీనివాస్.మల్లెపాక రాములు బొంకూరి మల్లేష్ కొండగడుపుల వెంకటేష్. తడకమల్ల మల్లిఖార్జున్ గోపగాని వెంకన్న వెంకట్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు..



## సి పీఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లీ ఆనంద్ ఇంట పెళ్లి సందడి పెళ్లి వేడుకలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:27 సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ గారి కుమారుడు వివాహ వేడుకలకు,ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ , ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ఎర్ర యాదగిరి, ఐ ఎన్ టీ యు సి దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టేపాక మురళీకృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు బాష్పాక యాదన్న, ఎమ్మార్పీఎస్ పీఏ పల్లి మండల్ అధ్యక్షులు రమణపల్లి వెంకటయ్య, కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అందుగుల కేశవులు, బీ అర్ యస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తరి గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ యువజన పి ఎ పల్లి మండలాధ్యక్షులు బోడ నాగరాజు, కుక్కముడి లక్ష్మయ్య సారు, మద్దిమడుగు ధనుంజయ, మద్దిమడుగు అంజనేయులు, హాజరు కావడం జరిగింది.



## ఇంటిగ్రేటెడ్ బీ ఏ బీ ఎడ్ అర్హత పరీక్ష నోటిఫికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలి

### -ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా.

జనసముద్రం న్యూస్:లక్షెట్టిపేట్ :ఏప్రిల్ 27: ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ ఐ టీ లతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట్ లో 2024-25 విద్యా సంవత్సరానికి నాలుగు ఏండ్ల ఇంటిగ్రేటెడ్ బీ ఏ, బీ ఎడ్ కోర్సులో అడ్మిషన్ కై ఎన్ సీ ఈ టీ అర్హత పరీక్ష నోటిఫికేషన్ జారీ అయ్యిందని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఎన్ టీ ఏ నిర్వహించే ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ అర్హత పరీక్ష రాయడానికి ఈ నెల 30 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో అర్హత సాధించిన విద్యార్థులకు మాత్రమే ఇంటిగ్రేటెడ్ బీ ఏ బీ ఎడ్ కోర్సులో అడ్మిషన్ పొందడానికి అర్హత ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం మన ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ఎన్ ఐ టీ వరంగల్, మను యూనివర్సిటీ లో మాత్రమే ఇట్టి కోర్సు అందుబాటులో ఉందన్నారు. పూర్తి వివరాలకై www.ncet.samarth.ac.in లో గాని లేదా ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



## పోలవరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

జనసంద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో రాచన్నగూడెంలో శనివారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించిన జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు ప్రజలతో మమేకం అవుతూ, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు, సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గడిచిన ఐదేళ్లుగా ఏపీని అన్ని విధాలుగా నాశనం చేసిన జగన్ పాలనపై, వైసీపీ తెల్లం బాలరాజు కుటుంబంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ప్రజానీకం ఈ ఎన్నికల్లో కూటమి కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు నే గెలిపిస్తామని చెప్పారుఎన్నికల ప్రచారంలో చిర్రి బాలరాజు వెంట జనసేన జిల్లా నాయకులు గడ్డమణుగు రవి కుమార్,మండల అధ్యక్షులు పసుపులేటి రాము టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు

### -జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆలిండియా 2072 ర్యాంకు సాధించిన ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు

### -పదిమందికి పైగా ఆల్ ఇండియా 20 వేల లోపు ర్యాంకులు

### -విద్యార్థులను, బోధన సిబ్బందిని అభినందించిన ఎస్సార్ ఎడ్యుకేషన్ అకాడమీ వ్యవస్థాపకులు వరద రెడ్డి

నెల్లూరు ఏప్రిల్ 27 (జనసముద్రం న్యూస్): ఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన జేఈ ఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులతో ప్రతిభ కనబరిచినటువంటి నెల్లూరు ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి డీన్ రాంబాబు కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ఎస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులు జై మెయిన్స్ లో ఉత్తమ ర్యాంకులతో ప్రతిభని కనబరిచారు ఓబిసి విభాగంలో శరత్ తేజ 99.42 పర్సంటేలతో ఆల్ ఇండియా 2072 ర్యాంక్ ని కైవసం చేసుకున్నారు అలాగే పిన్నమ్మ రెడ్డి శివ సాత్విక్ ఆల్ ఇండియా 4708, సనత్ బాబు, ఆల్ ఇండియా 5295, దివ్య కొత్త ఆల్ ఇండియా 7447, నీరజ్ కుమార్ ఆల్ ఇండియా 9607, అభిరాం రెడ్డి ఆల్ ఇండియా 10281, లక్ష్మీ యశ్వంత్ ఆల్ ఇండియా 10887, ఇలా 20 వేల లోపు ఆల్ ఇండియా ర్యాంకులను 10 మంది సాధించారు. ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన వారిని ఎస్సార్



ఎడ్యుకేషనల్ అకాడమీ వ్యవస్థాపకులు వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, డీజీఎం గోవర్ధన్ రెడ్డి అభినందించారు.అలాగే బోధన సిబ్బందిని బోధినేతర సిబ్బందిని అభినందించారు.రానున్న రోజుల్లో ఇంకా మంచి ర్యాంకుల కోసం కృషి చేయాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ డీన్ కృష్ణారెడ్డి, ఏజీఎం వివి నాయుడు,ప్రిన్సిపల్ అమరేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారావు, జయప్రకాష్,కిరణ్, శైలేష్, ఏవో కోదండరాం, రమేష్, నాగిరెడ్డి, ఫియాజ్, పాల్గొన్నారు.

## సీఎం రాచపల్లి లో, ఎన్ డి ఏ పార్టీకి..." ముక్కా వారి కుటుంబానికి".. బ్రహ్మరథం పట్టి హారతులు ఇచ్చిన.. పల్లె ప్రజలు

### పంచాయతీలోని గడప గడప... "ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ కి".. జేజేలు పలుకుతూ స్వాగతించారు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 27 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వెల్ మండలం లోని సీఎం రాచపల్లి,హరిజనవాడ ,కొండయ్యగారి పల్లి ,అలివేలి మంగపురం గ్రామాలల్లో , డోర్ టు డోర్ , ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి" గాజు గ్లాసు" గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు "కమలం పువ్వు గుర్తుకు" ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని, కోరిన రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి వారు, సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు, తనయుడు" డేర్ అండ్ డైనమిక్ యంగ్ రెబల్" తెలుగుదేశం యువ నాయకుడు" ముక్కా సాయి వికాస్ రెడ్డి"..., వారి సతీమణి తెలుగు యువత శిరీష రెడ్డి వారు ,కోడళ్ళు రిషిక, కుటుంబ సభ్యులతో పాటు.ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల తెలుగుదేశం, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గోపాలపురం నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి నేను సిద్ధం ఓటు వేసి గెలిపించడానికి మీరు సిద్ధం మా తానేటివనితమ్మ

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం (ప్రతినిధి) ద్వారకాతిరుమల,ఏప్రిల్27: ద్వారకా తిరుమల మండలం దొరసానిపాడు గ్రామం నుండి మన గోపాలపురం మన ఆడపడుచు ఎన్నికల ప్రచార ర్యాలీ ప్రారంభించిన నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత. అనంతరం వేంపాడు గ్రామంలో, మధ్యాహ్నం నుండి మెట్ట పంగిడి గూడెం, రాజా పంగిడి గూడెం, హనుమాన్ గూడెం, సూర్య చంద్ర రావు పేట, గొల్లగూడెం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించిన.తానేటి వనితమ్మమాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సచివాలయ వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చింది విజన్ ఉన్న మన జగనన్న మాత్రమే. జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చింది.ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు.తల్లి, చెల్లి, బాబాయ్, తమ్ముడు అని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.మన గుర్తు ఫ్యాన్ అమ్మ.ఫ్యాన్ గుర్తుకే మీ ఓట్లు వేసి జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలమ్మా అంటూ ర్యాలీ నిర్వహించి. ఇంట్లో ఫ్యాన్ ఉండాలి.సింక్లో గ్లాస్ ఉండాలి.ఇంటి బయట సైకిల్ ఉండాలి.జనం గుండెల్లో జగన్ ఉండాలి. అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగిన ప్రచారం.అడుగడుగునా హారతులు, పూలమాలలు, శాలువాలతో సత్కారం చేస్తూ ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించినవలసిందిగా కోరారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు.జగనన్న పాలన చూసి ప్రతి ఒక్కరూ తమ ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో




వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు.కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు.గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమాఅందించారు . మరోసారి జగనన్నను ఆశీర్వదించండి.ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యండి.అని అభ్యర్థించారు. అనంతరం గొల్లగూడెం బొండాడ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ద్వారకాతిరుమల మండల సోషల్ మీడియా కింగ్ సురేంద్ర పుట్టిన రోజు వేడుక లో పాల్గొన్నారు. ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్న బాబు, గ్రామ సర్పంచ్ బొండడ నాగభూషణం . ప్రచార కార్యక్రమం పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు, గొల్లగూడెం గ్రామ సర్పంచ్ బొండాడ నాగభూషణం, ఫైనాన్స్ డైరెక్టర్ చెలికన్ రాజబాబు, మండల కన్వీనర్ ప్రతాప్ నేను వాసు, సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, నల్లజర్ల సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, ఆచంట.బన్ను, గొల్లగూడెం ఎంపీటీసీ భీమడోలు మౌనిక, వైస్ ప్రెసిడెంట్.చీకట్ల సుందరావు. సచివాలయం కన్వీనర్. ఎర్ర మాధవ్, వెంకీ అన్న యువసేన యూత్ లీడర్ డీజే రాజు, బసవ మణికంఠ,తోట అయ్యప్ప,నరేష్, కామినేని శ్రీనివాస్ సర్పంచ్, దాకారపు బంగారమ్మ అగ్గియ, పెద్దిన దిలీప్,విజయ్ పెంద్యాల, దాసరి ఏసురత్నం, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో పార్టీ కోసం కృషి చేస్తున్న గోపాలపురం నియోజకవర్గ వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా ట్రాఫిక్ పోలీసులకు ఎండ తగలకుండా రక్షణ కవచం ఏర్పాటు చేసిన. ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ వెల్లడి






జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 27 ఏలూరు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఎండ కాలం రక్షణ కవచాలైన హ్యాట్, వాటర్ బాటిల్, బ్యాగ్ మరియు నల్ల కళ్ళ అద్దాలను అందించిన ఏలూరు రేంజ్ ఐజి శ్రీ జి వి జి అశోక్ కుమార్ ఐపీఎస్ వారు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.మేరీ ప్రశాంతి ఐపీఎస్ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజి మాట్లాడుతూ - ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు 6 నుంచి 8 గంటల పాటు రోడ్డుపై విధులను నిర్వహించాల్సి ఉంటుందని అందులో భాగంగా వారు ఎండ, వేడి మరియు వాహనాల పొగల వలన ముఖ్యంగా వేసవికాలంలో అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ పోలీసులకు ప్రతి సంవత్సరం వేసవిలో సమ్మర్ కిట్లను అందజేస్తునట్లు తెలిపారు. ఈ సమ్మర్ కిట్ లో ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి హ్యాట్, వాటర్ బాటిల్, బ్యాగు మరియు నల్ల కళ్ళద్దాలు అందజేస్తునట్లు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులకు వరుసగా రెండో సంవత్సరము సమ్మర్ కిట్ లు అందిస్తున్న మేరీ ప్రశాంతి ఐపీఎస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఏలూరు వారిని ఏలూరు రేంజ్ ఐజి అభినందించారు మరియు ట్రాఫిక్ పోలీసు వారు తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కాగిత శ్రీనివాసరావు, ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తాం : ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. అర్హులైన పాస్టర్ల అందరికీ గౌరవ వేతనం అందిస్తామని ఎన్డీఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిసిటీ కళ్యాణ మండపంలో నిర్వహించిన పాస్టర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు చాలా సమస్యలతో ఎన్నో ఇబ్బందులతో పాస్టర్ల వద్దకు వస్తారని వాళ్లకి మనోధైర్యం కలిగించి సన్మార్గమును నడిపించేందుకు పాస్టర్లు కృషి చేస్తానన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామన్నారు. ఎన్డీఏ కూటమి మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాస్టర్లపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ప్రార్థన మందిరాల అధునీకరీకరణకు మరియు సమాధి తోటలకు ప్రహరీ గోడ నిర్మాణానికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు , పంగులూరు అంజయ్య , పుల్లారావు మరియు పాస్టర్లు ఆనందరావు, చంద్రపాల్, హైజాక్, చంద్రయ్య, సుందర్ రావు, వాసు పాల్గొన్నారు

# చిట్వేలి ప్రజల ఆత్మబంధువు మహేష్ అన్న

చిట్వేలి జనసముద్రం ఏప్రిల్ 27 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చౌడవరం కుటుంబం పేద ప్రజలకు సహాయం చేయడంలో చిట్వేలి మండలంలో వారికి వారే సాటిని చెప్పవచ్చు రఘురామిరెడ్డి ఎందరోకో పేద ప్రజలకు సహాయం చేసి నమ్మిన వారి కోసం మాట మీద నిలబడడం రఘురామిరెడ్డి నైజం తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మహేశ్వర్ రెడ్డి చిట్వేలి మండల ప్రజలతోపాటు చిట్వేలు ప్రజలకు తన దగ్గరకి వచ్చిన వారికి ఏ సహాయం కావాలన్నా తన చేతనైతే చేయడం తప్ప ఎవరిని ఇబ్బంది పెట్టిన సందర్భాలు చాలా తక్కువ ఉంటాయి శత్రువులను కూడా ప్రేమించే తత్వం ఆయన నైజం చిట్వేలి పట్టణంలో ప్రతి కుటుంబంలో ఏ కార్యక్రమం జరిగినా మహేశ్వర్ రెడ్డి సొంత మనిషి లాగా ఆ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులు లాగా వ్యవహరిస్తారు ఎందరికో ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహాయం చేసిన ఆ కుటుంబం దాదాపు అర్థ శతాబ్దం పాటు పంచాయితీలో సర్పంచిగా ఆ కుటుంబ సభ్యుల గెలుస్తూ ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు ఆ కుటుంబానికి ప్రజలు ఇస్తున్న విలువ ఏ పా టీ దోఅర్థం చేసుకోవచ్చుచిట్వేలి ప్రజలకు త్రాగునీటి సమస్య అనేది ఇంతవరకు రాలేదు అంటే వారి పరిపాలన తీరును మనం ఏ స్థాయిలో ఎంత మంచిగా ఉంటుందో ఊహించుకోవచ్చు మొత్తం మీద ఆయనను చిట్వేలలో అజాతశత్రువుగా పిలుస్తారు ఎంత గొప్పగా వారికి ఆస్తి ఉన్న సాదాసీదాగా పదిమందితో స్నేహపూర్వకంగా మెలగడం ఆయనకు మాత్రమే సాధ్యం ఎంతో ఉన్నత ఆశయాలు లక్ష్యాలతో వ్యవహరిస్తున్న ఆయనకు అన్ని విధాల భగవంతుడు సహకరించాలని చిట్వేలి మండల ప్రజలు కోరుచున్నారు



# గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.27. నందివాడ మండలానికి చెందిన 30 మంది బీసీ నాయకులు టిడిపిలో చేరిక మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావుతో కలిసి పార్టీ కండువాలు కప్పి బీసీ నేతలను టిడిపిలోకి ఆహ్వానించిన రాము. కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చిదరబోయిన సీతయ్య వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని రాము సమక్షంలో టిడిపిలో చేరారు రాష్ట్రం నాశనం అయిపోతుంటే చూసి తట్టుకోలేక తనవంతుగా ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఉద్యోగం వదులుకొని చంద్రబాబుకు మద్దతుగా టిడిపిలో చేరుతున్నాను చిదరబోయిన సీతయ్య .వెనిగండ్ల రాము పాయింట్స్ పోలింగ్ లోపు గుడివాడ నియోజకవర్గంలో వైసిపి ఖాళీ అవ్వబోతుంది. జూన్ 4 తర్వాత గుట్కా నాని శాశ్వతంగా ఇంట్లోనే కూర్చుంటాడు.త్రాగునీరు,సాగునీరు అందించలేని పనికిమాలిన ఎమ్మెల్యేను మనమెందుకు సహించాలి. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి ముచ్చకైన కనబడటం లేదు.కులాల మధ్య చిచ్చు పెడుతూ, ఓట్ల కోసం శవరాజకీయాలు చేసే నీచ సంస్కృతిని నీ వెంట తిరిగే వాళ్ళే అసహ్యించుకుంటున్నారు. ప్రజలకు మంచి చేసేందుకు, నేతలతోపాటు ప్రజాప్రతినిధులు కూడా రావడం శుభ పరిణామం.గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పార్టీలో చేరిన వారందరికీ తప్పకుండా తగిన గుర్తింపు ఇస్తాను.ఏడాదిలో మూడు రోజులు దృష్టి పెడితే ప్రజల త్రాగునీటి, సాగునీటి సమస్యలు పరిష్కరించవచ్చు- ఆ తీరిక ఎమ్మెల్యేకు లేదు.అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇదే విధంగా ప్రజలతో కలిసే ప్రయాణిస్తాను.ఆదాయాన్ని పెంచి ప్రజల మంచి కోసం ఖర్చుపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు .జగన్ %ఽ% కో చేసిన విధ్వంసం, అప్పులకు రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది,కొన ఊపిరిపై ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వం ఆక్సిజన్‌లా బతికిస్తుంది.ఈ కార్యక్రమంలో నందివాడ మండలానికి చెందిన బిసి నాయకులు వీర్ల సతీష్ ,కందుల కోటేశ్వరరావు ,వీర్ల జితేంద్ర ,చిదరబోయిన నటరాజ్ , బెజ్జవరపు విష్ణు ప్రసాద్ ,జుజ్జువరపు వీరస్వామి తదితర పెద్దలు రాము సమక్షంలో టీడీపీ చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దారం నరసింహారావు, లోయ శివాజీ, సింగవరపు రాధాకృష్ణ,చాటరగడ్డ రవి ,దారం శ్రీను ,కొల్లి సుధాకర్ రావు ,రావూరి ఏడుకొండలు ,మండపాటి నాగరాజు ,వీర్ల శివ ,వీర్ల లోకేష్ ,నిమ్మకూరి వెంకటేశ్వరరావు ,మాగంటి మల్లికార్జునరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ అభ్యంతరాలపై,ఆధారాలు చూపాలంటూ గుడివాడ ఆర్వో నోటీసులపై స్పందించిన టిడిపి నేతలు





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.27. ము న్సిపల్ కమిషనర్ ధ్రువీకరించిన పత్రాన్ని ఆర్వోకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత తులసి బాబువైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి-పిచ్చిపిచ్చి వాగుడులు వాగితే సమాధానం కూడా అదే స్థాయిలో ఇవ్వాల్సి వస్తుందిమాజీ ఎమ్మెల్యే రావి పాయింట్స్‌సాక్షాత్తు గుడివాడ మున్సిపల్ కమిషనర్ ధ్రువకరించిన పత్రాన్ని ఆర్వోకు,అందజేసిన కొడాలి నాని నామినేషన్ పై అభ్యంతరం వ్యక్తం తోసిపుచ్చారు.ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో, ఆధారాలు చూపాలని మాకు నోటీసులు ఇచ్చారు.నిన్న స్క్రుటీనీలో ఆర్వోకు ఇచ్చిన ఆధారాలనే నేడు తిరిగి అందజేశాం.కేవలం ఎమ్మెల్యే కొడాలి నాని ప్రలోభాలకు లొంగి,తమ అభ్యంతరాలను ఆర్వో పరిగణలోకి తీసుకోలేదు.విజ్ఞత లేకుండా నిన్న కొన్ని కుక్కలు మీడియా సమావేశం పెట్టి మొరుగుతున్నాయి.ఆధారాలు చూపాలని మాకు నోటీసు ఇచ్చారంటే దాని అర్థం ఏంటి, తప్పు జరిగినట్లు కాదా. వైసిపి నేతలు ఇప్పుడెం మాట్లాడుతారు,విజ్ఞత ఉండ బట్టే నిబంధనల ప్రకారం వ్యవహరించాం.నిన్నటి వ్యవహారం మి ఆత్మ సాక్షికి వదులేస్తున్నాం,మీరు ఎంత దిగజారారో అర్థం చేసుకోండి.20ఏళ్ల పాటు గుడివాడను సర్వ నాశనం చేసారు.నీ దరిద్రాన్ని వదిలించుకోవడానికి,గుడివాడ ప్రజలు సిద్ధంగా ఉన్నారు.కొడాలి నాని నామినేషన్ పై పూర్తి ఆధారాలతో తాము అభ్యంతరం వ్యక్తం చేసిన ఆర్వో స్పందించలేదు.పైగా గేటవుట్ మి మీద కేసు పెడతా అంటూ మమ్మల్ని బెదిరించారు, తమనె బెదిరిస్తున్న అధికారులు, ఇక సామాన్య ప్రజల విషయంలో ఎలా ఉంటారు అర్థం చేసుకోవచ్చు.గుడివాడలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ ఎన్నికల సంఘ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని మాకు రక్షణ కల్పించాలి.టిడిపి నేత తులసి బాబు పాయింట్స్‌ఆర్వో నోటీసులకు స్పందించి ఆధారాలు ఇచ్చాం.హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ కూడా దాఖలు చేశాం.నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు,తమకు ఎన్నికల నిబంధనలు తెలుసు,ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి.ఆర్వో అధికారులను వినియోగించుకుని,చేసిన మోసాన్ని కప్పి పుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.మీరు అంతా కరెక్ట్ అయితే,ఆధారాలు చూపమని మాకు నోటీసులు ఎందుకు ఇస్తారు.8వ తరగతి చదివిన మీకే అంత అవగాహన ఉంటే,గ్రాడ్యుయేట్లు చదివిన మాకెంత తెలిసి ఉండాలి.పెద్దలు అని గౌరవంతో మాట్లాడుతున్నాను- పరుష పదజాలంతో మాట్లాడటం మాకు తెలుసు-మికంటే దారుణంగా మాట్లాడగలం.10ఏళ్ల పాటు పార్టీలో ఉన్న మీకు ఏం చేశారు- ఎమ్మెల్సీ ఇస్తామంటే వద్దని అడ్డుకుంది ఎవరు.కనీసం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యుడుగా అయిన అవకాశం ఇచ్చారా-జనం రక్తం పిలుస్తూ పది రూపాయలు వడ్డీలకు అప్పులు ఇచ్చే కీర్తిను కమిటీ సభ్యుడిగా చేశారు.గుడివాడలో మట్టి మాఫియా, ఇసుక దోపిడి,జూదశాలలు,బెట్టింగ్ ముఠాలకు కేరాఫ్ అడ్రస్ కొడాలి నాని.పేకాటలో నీ తమ్ముడు దొరికితే,ఓ పోలీస్ అధికారితో మాట్లాడి బయటికి తెచ్చుకున్నది వాస్తవం కాదా.మాపై అవాకులు చవాకులు పేలుతున్నారు.మేము కట్టుకునే బట్టా నుండి తినే తిండి వరకు... పన్నులు చెల్లిస్తున్నాం,మా సంపాదనలో 42శాతం పన్నులు కడుతున్నాం.నువ్వు తిరిగే కార్లు ఎవరి పెర్ల మీద ఉన్నాయో చెప్ప గలవా - నీ బెంజ్ గారు ఎలా కొన్నావ్. మేము కష్టపడి సంపాదించిన డబ్బును ఖర్చు పెడుతున్నాం, సాఫ్ట్వేర్ కంపెనీ ఏర్పాటుచేసి ఎందరికో ఉద్యోగాలు ఇచ్చాం. నువ్వు ఏం చేసే డబ్బు సంపాదిస్తున్నావ్, ఐదు కార్లు వేసుకొని ఎలా తిరుగుతున్నావ్, ఆ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చింది. ఎన్నికల అఫీడవిట్ లో నీ ఆస్తులు వివరాలు కూడా చెప్పుకోలేకపోతున్నావు. పిచ్చి పిచ్చిగా మాట్లాడితే మా స్పందన కూడా అదే .నీ బినామీ క్వారీ వ్యాపారాలన్ని మాకు తెలుసు,ఖమ్మంలోని వెంకట దుర్గ కన్స్ ట్రక్షన్ క్వారిలో ఏం చేస్తున్నావో అన్ని వివరాలు మాకు తెలుసు...ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి.

# దెందులూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి. కొఠారి అబ్బాయి చౌదరి వెల్లడి

## వైఎస్సార్సీపీ మ్యానిఫెస్టోతో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న జగనన్న



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 27గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఈ రోజు విడుదల చేసిన వైయస్ఆర్సీపీ మ్యానిఫెస్టో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేట్లు ఉందని దెందులూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కోఠారు అబ్బయ్య చౌదరి గారు అన్నారు. మోసపూరితమైన ప్రతిపక్షాల హామీల్లాగా కాకుండా చక్కని సంక్షేమాన్ని ప్రజలకు కొనసాగించాలన్న జగనన్న ఆశయం ఇందులో ప్రస్ఫుటంగా కనబడిందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వైయస్ఆర్ చేయూత లక్షా యాభై వేలకు, దశల వారీగా పెన్షన్ 3500కు, అమ్మఒడి 17000కు, ఈబీసీ నేస్తం లక్షా 5 వేలకు, కాపు నేస్తం లక్షా 20 వేలకు, రైతు భరోసా 16 వేలకు, వాహనమిత్ర లక్ష రూపాయలకు పెంపు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం వంటివి చారిత్రాత్మక నిర్ణయం అని అబ్బయ్య చౌదరి గారు చెప్పారు. అలాగే ప్రస్తుతం అమలు చేస్తున్న మిగతా పథకాల కొనసాగింపుతో జగనన్న ప్రజా సంక్షేమ రారాజుగా నిలిచి పోతారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలందరికీ ఇళ్ళు పథకం ద్వారా దెందులూరు నియోజకవర్గంలో మరికొన్ని వేల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ళు ఇచ్చే అవకాశాన్ని కల్పించిన జగనన్నకు అబ్బయ్య చౌదరి గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రచారం లో పాల్గొన్న తాటిపర్తి సతీమణి భాగ్యసీమా చౌదరి నా భర్తను గెలిపించండి.

## తాటిపర్తి సతీమణి భాగ్య సీమా చౌదరి.తాటిపర్తి ని గెలిపించండి

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 27 పుల్లల చెరువు. త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాటిపర్తి.చంద్రశేఖర్ ను గెలిపించాలని తాటిపర్తి సతీమణి భాగ్య సీమా చౌదరి ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని మెయిన్ బజార్,బీసీ కాలనీ,అలుగు బజార్,సుగాలి తాండాలలో శనివారం ప్రచారం నిర్వహించారు.ముందుగా పార్టీ కి చెందిన నాయకులు,మహిళలు ఆమె కు ఘన స్వాగతం పలికారు.మహిళలు బొట్టుపెట్టి హారతి ఇచ్చారు.ఆమె ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమపథకాలను,ఆ సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్దిని వివరించే కరపత్రాలను అందించారు.ఈ సందర్భం గ్రామంలో ఆమెకు మహిళల నుండి ఆదరణ లభించింది.ఈ సందర్భంగా భాగ్య సీమా చౌదరి మాట్లాడుతూ,వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరు తో అనేక పథకాలను ప్రవేశపెట్టి పేద బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిందన్నారు.మహిళలకోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేసిందన్నారు.విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు.నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి జరిగిందన్నారు.నవరత్నాల పథకాలు అందాలంటే జగన్మోహనరెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరు లబ్ది పొందారన్నారు.వైసిపి కి అండగా ఉండాలన్నారు.వచ్చే ఎన్నికల లో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి. భాస్కర్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి.చంద్రశేఖర్ కు ఫ్యాన్ గుర్తు పై ఓట్లేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి%ఽ% సతీమణి అరుణమ్మ.ఎంపిపి కందుల.వెంకటయ్య, వైస్ ఎంపీపీ ఎల్ రాములు,వైసిపి నాయకులు భూమిరెడ్డి .సుబ్బారెడ్డి ,చాపలమడుగు సర్పంచ్ టి.సత్యనారాయణరెడ్డి, కుందూరు. ఉమా మహేశ్వరరెడ్డి,కె.జానకీ రఘు,సచివాలయ మండల కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు ,కె. కాశయ్య,డి. హనుమంతరావు ఎం.వాసు.గొడుగు.ఆంజనేయులు,ముద్ద వాసు, వేముల వెంకటేశ్వర్లు, నగిరి జానకి రామయ్య, కాసారామంజి, కాయకోకుల బచ్చయ్య, రామావత్ హరి నాయక్, సచివాలయం సచివాలయం కన్వీనర్లు సుందర రావు, నక్క గంగరాజు, వంకర పోయిన నాగమ్మ,వేముల.రమణమ్మ, పార్టీకి చెందిన వై సి పి మహిళలు పాల్గొన్నారు.



# పినకడిమి గ్రామం నుండి 100 కుటుంబాలు వైసిపి నుండి విడనాడి టీడీపీలో చేరిక. చింతమనేని ప్రభాకర్ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 27 గ్రామాల అభివృద్ధి పట్టించుకోని వైసిపి పార్టీకి దెందులూరులో భారీ ఎదురు దెబ్బ లిపెదవేగి మండలం పినకడిమి గ్రామానికి చెందిన కడమర్తి గోపరాజు, పస్పం దుర్గారావు, పాలపటి తిరుమల సహా దాదాపు 100కుటుంబాలు నేడు వైసిపిని వీడి టిడిపిలో చేరిక - పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చింతమనేని ప్రభాకర్ వైసిపి నీ వీడి టిడిపిలో చేరిన పినకడిమి గ్రామస్తుల కామెంట్స్:- గత 5ఏళ్లుగా మా పినకడిమి గ్రామం వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి లేకుండా నిరాదరణకు గురయ్యింది, అటువంటి వైసిపి పార్టీకోసం ఇన్నాళ్లు కరడు గట్టిన కార్యకర్తల లాగా కృషి చేసినందుకు చింతిస్తున్నాము - మా పినకడిమి గ్రామ అభివృద్దే లక్ష్యంగా సమర్థవంతమైన నాయకుడు చింతమనేని నాయకత్వాన్ని బలపరుస్తూ మేమంతా వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నము..వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం - దెందులూరు వైసిపి ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో గత 5ఏళ్లుగా కష్టాలు ఎదుర్కొన్న పినకడిమి గ్రామం-సంక్షేమం లేదు, అభివృద్ధి లేదు, తాగు నీటి సమస్య అతి దుర్భరం - రోడ్ల సమస్య చెప్పాల్సిన అవసరం లేనే లేదు - అందుకే మేమంతా వైసిపి నీ వీడి దెందులూరులో గ్రామాల అభివృద్ధి కోసం చింతమనేని నాయకత్వాన్ని బలపరుస్తున్నాం." అని తెలిపారు. ఈకార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధ సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# మా నియోజకవర్గానికి చేసింది ఏముంది. ఎంపీ వారు ?
# దోచుకోవడమో దాచుకోవడం తప్ప ఎమ్మెల్యే వారు

**2009 నుంచి 2014 వరకు "నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి" అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన మంగంపేటను**

**2014 నుండి 2024 వరకు అప్పులు ఊబిలోకి తీసుకెళ్లిన ఎంపీ మిథున్ రెడ్డి... నియోజకవర్గ ఎమ్మెల్యే**

**దాదాపుగా 1000 మంది మిల్లులు ఓనర్ లు ..50,000 మంది వర్కర్లు, అప్పులు "ఊబిలో కూరకపోయి" ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస పోవడం**

**మంగంపేట మిల్లు ఓనర్లు అప్పులకు తట్టుకోలేక... ఆత్మహత్యలు చేసుకోవడం**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 27 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ,దాదాపుగా 2011 నుండి 2014 వరకు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లోని మంగంపేటలో ఉండు గనుల అభివృద్ధి చేసింది , మాజీ ముఖ్యమంత్రి" నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి" మంగంపేటలో దాదాపుగా 200 ఫ్యాక్టరీలకు అనుమతులు ఇప్పించి రైల్వే కోడూరుని ఎంతగానో అభివృద్ధి చేసిన వ్యక్తి ....! నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 2014 పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎంపీ అయిన తరువాత 2014 నుండి 2024 లోపు మంగంపేటను నిర్వీర్యం చేసిన ఘనత ఎంపీ పెద్ద రెడ్డి మిథున్ రెడ్డి అని విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు... దాదాపుగా చెప్పాలంటే 50వేల మంది పేదలను 200 ఫ్యాక్టరీల ఓనర్ కుటుంబాలను, రోడ్లపాలు చేసి, అన్నమో రామచంద్ర అంటూ.. . వేల కుటుంబాలు , అప్పులు తట్టుకోలేక పక్క రాష్ట్రాలకు విదేశాలకు వెళ్లిపోయే పరిస్థితిని తీసుకొచ్చిన వ్యక్తి "ఎంపీ మిథున్ రెడ్డి"... చేతివాటమేనని, చెప్పుకొస్తున్న స్థానిక ప్రజలు విశ్లేషకులు... అంతేగాక ఓనర్లు పురుగుల మందు తాగిన వాళ్లు.. ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు కూడా ఉన్నారని, కన్నీళ్లు పెట్టుకుంటూ ఇబ్బంది పడి అనుభవించిన వారు, విశ్లేషకులు, ప్రజలు చెప్పుకొచ్చారు,రైల్వే కోడూర్ 15 సంవత్సరాల స్థానిక ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసుల ప్రస్తావనకు వస్తే...! 2009 నుండి 2024 వరకు రైల్వే కోడూర్ శాసన సభ్యులుగా పదవిని అనుభవించినారు, కానీ రైల్వే కోడూరు చేసింది ఏమీ లేదు "శూన్యం" అంటూ చెప్పుకొచ్చారు, కొత్త కోడూరు రక్షణ గోడ కట్టడానికి, నెల్లూరు నుండి కాంట్రాక్టర్లు వస్తే వాళ్లు కమిషన్ ఇవ్వలేదని.... ఇతను అడిగిన కమీషన్ డబ్బులు ఇవ్వలేదని రెండు తుళ్లు వెనక పంపించిన ఘనత రైల్వే కోడూరు ఎమ్మెల్యే కోరుముట్లది..? అని చెప్పుకొచ్చారు, అడిగినంత కమిషన్ ఇచ్చిన తరువాత ఆ రక్షణ గోడ కట్టనిచ్చారని చెప్పుకొచ్చారు ....ఇప్పుడు వరకు ఎమ్మెల్యే ఎక్కడే గాని, తన చేత్తో పిరికిడు మట్టి వేసి ఒక పని అయినా సక్రమంగా చేశారేమో, మీరేనా చెప్పండి.. అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రజలు ప్రశ్నిస్తూ చెప్పుకొచ్చారు, మీకు మరియొక విషయం తెలుసా....! రైల్వే కోడూరులోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణకుమార్ రెడ్డి ఐయామ్ లోనే, సాంక్షన్ అయితే అది నేటి వరకు పురోగతి లేదు, ఎందుకంటే స్థానిక శాసనసభ్యునికి అడిగిన కమీషన్ ఇవ్వ లేదు కాబట్టి...! రైల్వే కోడూర్ శాసనసభ్యునికి కావలసింది, భూకబ్జాలు, దుంగలు వ్యాపారాలు, కమీషన్లు, కోడూరు అభివృద్ధి ఆయనకు అవసరం లేదు.... అంటూ చెప్పుకొచ్చారు, నీకు మరో విషయం తెలుసా అంటూ ఎమ్మెల్యే చేస్తున్న వ్యాపారాలు అన్ని ప్రైవేటు యూట్యూబ్ ఛానల్ లో "దుద్దిరాల అనిత దీప్తి".. చాలా వరకు చక్కగా ప్రజలకు తెలియజేశారు, అంటూ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంగంపేట ఏపీఎండిసి లో స్థానికలకు, కాకుండా 200 ఉద్యోగాల అమ్ముకున్నారని... స్థానికంగా ఉన్నవారు ఇండ్లు, భూములు, పోగొట్టుకున్న వారికి " మొండి చెయ్య".. చూపించారని ,మంగంపేట స్థానికులు రాజకీయ విశ్లేషకులు రైల్వే కోడూరు రాజకీయ విశ్లేషకులు చెప్పుకొస్తూ.... ఇంకా చాలా విషయాలు కూడా ఉన్నాయని, చెప్పుకుంటూ ఉంటున్నారని, ప్రజలు విసిలేసికులు గుసగుసలా పడటం గమనారహం..

# భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో గల పార్టీ కార్యాలయం వద్ద మరియు హాఫీజ్ పేట్ పై ఓవర్ దగ్గర ఏర్పాటు చేసినటువంటి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి జెండా ఆవిష్కరణ చేసిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు,పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్**



శేరిలింగంపల్లి మాదాపూర్ ఏప్రిల్ 27 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూఏప్రిల్ 27, 2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు పనిచేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం పార్టీ పోరాటం చేస్తున్నది అని అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ తెలియచేసారు.తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక మన బీఆర్ఎస్ పార్టీ జెండా అని, స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా మన బీఆర్ఎస్ పార్టీ జెండా అని అన్నారు. పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత మన బీఆర్ఎస్ పార్టీదని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కొట్లాడి, తెగించి తెచ్చిన స్వరాష్ట్రం ఈ పది సంవత్సరాలు వారి పాలనలో స్వర్ణయుగంలా మారిందని శ్రీనివాస్ యాదవ్ కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలబడినది అని, సంక్షేమం, అభివృద్ధి లో అగ్రపథనా విరాజిల్లినది అని , అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న గులాబీ జెండా అని శ్రీనివాస్ యాదవ్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం ఖాన్, మాదాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు మీయాన్ పటేల్, ఆదిత్య నగర్ బస్తి అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం, మాదాపూర్ యూత్ అధ్యక్షులు షేక్ కాజా, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అజీముల్లా ఖాన్, లియాఖాత్, బాబు మియా, కృష్ణ యాదవ్, అంకారావు, సాంబశివరావు, బుజ్జన్న, నరసింహ, రామకృష్ణ, బాబు మియా, మరియు యూత్ నాయకులు రహమత్ ఖాన్, షేక్ సలీం, ఇమ్రాన్, రహీం, మోయిజ్, మహమ్మద్ మహిళలు ఉమాదేవి, నవమి, బుజ్జమ్మ, స్నేహ, సతీష్, మరియు కార్యకర్తలు,ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించండి

## CITU జిల్లా సదస్సు తీర్మానం




జన సముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక, కార్పొరేట్, మతోన్మాద బిజెపిని ఓడించాలని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జరిగిన సీఐటీయూ జిల్లా సదస్సు తీర్మానం చేసింది. కార్మిక వర్గాన్ని దేశ ప్రజానీకాన్ని 10 సంవత్సరాల కాలం మోసగించింది ఎన్నికలవేళ మూడోసారి అధికారాన్ని చేజిక్కించేందుకు జిమ్మిక్కులు చేస్తున్నది. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నిర్లక్ష్యం చేసింది నిత్యవసర ధరలు ద్రవ్యల్ బలం నిరుద్యోగం అంటే అతి కీలక సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేసినది. కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి రాజ్యాంగ హక్కులు లౌకిక తత్వం సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై దాడి చేసింది. దేశ ఆర్థిక సార్వభౌమత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్మిక వర్గం తమ కోర్టును బాధ్యతతోను విచక్షణతో వినియోగించుకోవాలని సిఐటియు కోరుతున్నది. జిల్లా సదస్సు ప్రధాన వక్త సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి %+% .తిరుపతయ్య మాట్లాడుతూ కనీస వేతనం 26,000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బతకలేని పరిస్థితి ఉంది. కానీ బిజెపి ఫ్లోర్ లెవెల్ మినిమం రోజుకు 178 రూపాయలు ఇవ్వాలని నిర్ణయం చేసినది. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది. ఈ కోడ్ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోయారు. సమ్మె హక్కు కాల రాయబడింది. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటలకు నిర్ణయించింది. కోట్లాది అసంఘటిత రంగ కార్మికులకు వర్తించే ఈ పిఎస్, పెన్షన్ నెలకు పదివేలు పెంచడానికి బిజెపికి మనసొప్పడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదు. స్కీం వర్కను కార్మికులుగా గుర్తించడం లేదు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడినది.దీని ప్రభావం రైతంగంపై తీవ్రంగా పడనున్నది. వినియోగదారులు ఇప్పుడు చెల్లిస్తున్న యూనిట్ ధర కంటే అనేక రెట్లు కరెంట్ బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. ఎంవియాక్ట్ 2019 చట్ట సవరణ ద్వారా దేశంలోని సుమారు 16 కోట్ల మంది రవాణా రంగ కార్మికులకు ఉపాధిని దెబ్బతీసినది.వివిధ ప్రమాదాలకు రవాణా రంగ కార్మికులను బాధ్యులుగా చేసి పది లక్షల పెనాల్టీ, రెండేళ్ల జైలు శిక్షలకు గురిచేసి హిట్ అండ్ రన్ చట్టాన్ని తెచ్చింది. గత పది ఏళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా సుమారు నాలుగు కోట్ల 90 లక్షల ఆదాయాన్ని సమకూర్చే పేరుతో ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారులు బ్యాంకులకు చెల్లించాల్సిన రెండు కోట్ల 14 లక్షల బకాయిలను మాఫీ చేసింది. జాతీయ బీమా సంస్థ ఎల్ఐసి వాటలను ఐపీఓలు పేరుతో అమ్మేందుకు తెగబడింది. జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చి మోసగించింది నల్లధనం తీసుకొచ్చి జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామని మోసగించింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయాయి. డిమానిటైజేషన్ ద్వారా 15 కోట్ల మంది రోజువారి కూలీలు ఉద్యోగాలు కోల్పోయారు. ఎల్పిజి సిలిండర్ 2014లో రూ .410 నుండి ఫిబ్రవరి 2024 లో రూ.912 కు పెరిగినది. నిరుద్యోగ రేటు 2014లో 5.44 శాతం నుండి 2024 8.7 శాతానికి పెరిగింది. 2014 నుండి 2022 మధ్య 1,00,474 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు.కార్మికులు 235,779 మంది రోజువారి కూలీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. పెట్రోలియంత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరంలో ఒక్క లక్ష 72,65 కోట్ల ఆదాయాన్ని పొందగా 2021- 22 ఆర్థిక సంవత్సరం నాటికి 4,92,0003 కోట్లకు తన ఆదాయాన్ని పెంచుకున్నది. ఈ పదేండ్ల కాలంలో పెట్రోలియం ఉత్పత్తుల నుండి 31 లక్షల 5540 కోట్లు ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వం పొందినది.కాబట్టి కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సీఐటీయూ శ్రేణులు అభిమానులు ఓడించాలని నిర్ణయం చేసినది. ఈ జిల్లా సదస్సు మే 13న జరిగే ఎన్నికల్లో కార్మిక వర్గం సత్తా చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు యు శ్రీనివాస్ జనగాం రాజమల్లు, గుడికందుల సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి,మారెళ్ల శ్రీలత పాల్గొన్నారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి దహన సంస్కారానికి ఆర్థిక సహాయం చేసిన ఆపద్బాంధవుడు తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి ఏప్రిల్ 27 జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం రోజున మరణించినటువంటి కందుకూరి ఆంజనేయులు పార్దివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారానికి ఆర్థిక సహాయం చేసిన ఆపద్బాంధవుడు రమేష్. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ ఆ భగవంతుడు పేదలకు తోసిన సహాయం చేయడం కోసమే నన్ను నడిపిస్తున్నాడని ఎల్కతుర్తి మండలంలోని నిరుపేదల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబాలకు ధైర్యాన్ని ప్రసాదించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్ ఎల్కతుర్తి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ వీణవంక రమేష్ చారి అంబాల జగన్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ తదితరులు పాల్గొన్నారు .



## వైరా నియోజకవర్గం కోఆర్డినేటర్ గా పిసిసి జనరల్ సెక్రెటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 27 పాత లింగాల గ్రామంలో, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా వైరా నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమితులైన టీ పిసిసి జనరల్ సెక్రెటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారిని కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి అధిష్టానం వారు వైరా కోఆర్డినేటర్ గా నియమించినందుకు, ధన్యవాదాలు తెలుపుతూ, స్థానిక ఎమ్మెల్యే, మండల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు అన్ని మండలాల ముఖ్య నాయకులతో సమావేశం జరిపి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన రఘురామిరెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తానని సందర్భంగా పేర్కొన్నారు, అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గారు, స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య గారు, మహబూబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర గార్లతోని మే 5 తారీఖున ఎన్నికల బహిరంగ సభ కొత్త లింగాల సెంటర్లో నిర్వహిస్తామని, ఈ సభకు అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని, నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు %ంఎ% పత్తే మహమ్మదు మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, మాజీ సర్పంచులు ధరావత్ రాంజీ, కిన్నెర నాగయ్య, బానోతు నరసింహ నాయక్, నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబటిపూడి సత్యం చామంతులు విశ్వనాథం, రాజేష్ ఇట్ట శ్రీనివాస్, కమటం వెంకటేశ్వర్లు, పండగ కోటేశ్వరరావు, గుగులోతు గోపి బట్టు నాను, ఎరుకల రమేష్, భూక్య బాలు నాయక్, ధరావత్ సంత్య, చల్ల శ్రీరాములు, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీ నర్సు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాలోతు భావు సింగ్, దొడ్ల వేణు, ఆ లోతు శివ, దేవుళ్ళ నాగేశ్వరావు, సురేష్, చింటూ, వినోద్, గుండ్ల రమేష్, దొడ్ల నరేష్, బత్తుల నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## ఎంపీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలి

### -బి ఆర్ ఎస్ బూత్ కమిటీ సమావేశం

### -మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ సతీష్ కుమార్

జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 27 : (కోహెడ ప్రసాదరావు)రాబోయే ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు ఒడిదల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లాకోహేడ మండలంలోని . శనిగరం, తంగళ్లపల్లి,గుండారెడ్డిపల్లి, బస్వాపూర్, ఆరెపల్లి, పోరెడ్డిపల్లి, నాగ సముద్రాల, బత్తులవానిపల్లి, రాంచంద్రాపూర్, ఎర్రకుట్టపల్లి , గ్రామాల వారి బూత్ బూత్ కమిటీ బాధ్యులతో శనివారం మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ బాధ్యులతో ఆయన మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అని కోరారు. గతంలో ఎంపీగా వినోద్ కుమార్ చేసిన సేవలను ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు. గత పది ఏళ్ల నుండి కెసిఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అమలు పరచని గ్యారెంటీ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరూ పాటుపడేలా పనిచేయాలని సతీష్ కుమార్ కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఆయా మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఏప్రిల్ 28,2024

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం: మాజీ ఎమ్మెల్యే బానోతుహరిప్రియ

కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 27



మండలంలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు సమావేశం కొత్త లింగాలలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇల్లందునియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యురాలు గౌరవ శ్రీమతి బానోత్ హరిప్రియ పాల్గొన్నారు

29 తేది ఖమ్మం లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు పార్లమెంట్ ఎలక్షన్ల నిమిత్తం ప్రచారంలో భాగంగా ఖమ్మం వస్తున్న సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలంలోని ముఖ్య నాయకులుఅంతటి అచ్చయ్య ,మల్లెంపాటి శ్రీనివాసరావు,వడియాల కృష్ణారెడ్డి బానోత్ రాందాస్ ,బట్టు శంకర్ ,సామా మోహన్ రెడ్డి ,మూడు కృష్ణ ప్రసాద్ కాట్రాల రాంబాబు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు గ్రామ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గిరిజన మోర్చా సమ్మేళనానికి విచ్చేసిన బిజెపి ఎంపీ అభ్యర్థి బూర

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి నియోజకవర్గం బిజెపి గిరిజన మోర్చా సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బూర నర్సయ్య గౌడ్.ఆయన గిరిజన మహిళలతో నృత్యం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు.గిరిజనులను హక్కున చేర్చుకుని బిజెపి ప్రభుత్వం ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా నియమించిన ఘనత బిజెపి పార్టీకి దక్కుతుందని బూర అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి,నకిరేకల్ అసెంబ్లీ వైస్ ఇంచార్జ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఆలేరు అసెంబ్లీఇంచార్జ్పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో భారత రాజ్యాంగం



ఎల్కతుర్తి ఏప్రిల్ 27 జనసముద్రం న్యూస్

ఎల్కతర్తి:-ప్రమాదంలో పడుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి తేదీ:29-4-2024 సోమవారం రోజున హుస్నాబాద్ బస్ డిపోకు ఎదురుగానున్న బి.ఎల్.ఆర్ ఏ సి ఫంక్షన్ హాల్ లో జే.ఏ.సీ. ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయడానికి ప్రజాస్వామికవాదులు, నిరుద్యోగ యువత,రైతులు,ప్రజా కుల సంఘాలు ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి.దేశంలో 10 ఏళ్ల బిజెపి పాలనలో రైతులకు వ్యతిరేకంగా కార్పొరేటర్లకు అనుకూలంగా 3నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతులను చంపి రైతులను ఉసురు బోసుకున్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు నింపి యువత భవితకు భరోసా కల్పిస్తామని చెప్పి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉపాధి లేకుండా చేసినారు.లిక్కర్ స్కాం వందల కోట్లలో జరిగితే బిజెపి ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో లక్షల కోట్ల స్కాంకు పాల్పడి అవినీతిని యతేచ్చగా కొనసాగిస్తుంది.బిజెపి 10 ఏళ్ల పాలనలో నిత్యవసర ధరలు, గ్యాస్,పెట్రోలు ధరలు పెరిగే మధ్యతరగతి ప్రజలు జీవితాలకు గుదిబండగా తయారైంది. ప్రపంచ దేశాలల్లో భారత రాజ్యాంగం కొనియాడబడుతుంటే బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు కాబట్టి ప్రజావ్యతిరేకపాలనచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి తెస్తున్న బిజెపికి బుద్ధి చెప్పడానికి రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రజలందరూ సిద్ధం కావాలని కోరుతూ 29న జరగబోయే సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సాతురి వెంకన్న,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, సాతూరి చంద్రమౌళి దళిత నాయకుడు, ఇంద్రసేనారెడ్డి, ఎండి అక్తర్,కాంగ్రెస్ నాయకులు సంతాజి, గోలి రాజేశ్వరరావు, గొర్రె మహేందర్, ఎర్రోళ్ల చైతన్య, ఎర్రోళ్ల సురేష్, అంబాలశ్రీకాంత్,అంబాల జగన్,తదితరులు పాల్గొన్నారు

## వాహన తనిఖీ లో బంగారు నగల పట్టివేత

జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 27:
(కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిలో శనివారం రోజు జరిగిన వాహన తనిఖీలు 25 తులాల బంగారు నగల్ని పట్టుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. కరీంనగర్ నుండి అక్కన్నపల్లికి వెళుతున్న తిప్పని శ్రీహరి అనే వ్యక్తి కారును తనిఖీ చేయగా ఎలాంటి ధ్రువీకరణ బిల్లులు లేని 25 తులాల బంగారు నగలను తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వీటివల్ల సుమారు 16 లక్షల 25వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన వివరించారు. ఎన్నికల నిబంధనలో భాగంగా ఎలాంటి ఆధారాల పత్రాలు లేని ఆభరణాలను తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగలను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ కు అప్పగించినట్లు ఆయన వివరించారు.

## హస్తం గుర్తుకు ఓటు వేయండి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి

**శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ అల్విన్ కాలనీ నందు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు**



శేరిలింగంపల్లి హఫీజ్ పేట్
ఏప్రిల్ 27 జనసముద్రం న్యూస్

ఈ సందర్భంగా పూజిత జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి నీ సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 న జమ్మికుంట కు సిఎం రేవంత్ రెడ్డి

**- బహిరంగ సభను విజయవంతం చేయండి.**
**- ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి హుజురాబాద్ కు రానున్న రేవంత్ రెడ్డి**



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27

30 వ తారీఖున జమ్మికుంట కాలేజీ గ్రౌండ్ లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలి భారీ బహిరంగ సభ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ మీడియా సమావేశం ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి హుజురాబాద్ కు రానున్న రేవంత్ రెడ్డి.ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.

గ్రామ గ్రామాన,వాడ వాడలా ఇందిరమ్మ ఇళ్లలు ఉన్నాయా,కేంద్రం కట్టించిన డబుల్ బెడ్ రూం ఉన్నాయా అని చూడండి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూ

మే 13 వ తారీఖున జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30 తారీఖున జమ్మికుంట కాలేజీ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్నట్లు ప్రణవ్ బాబు తెలిపారు.సభకు సంభందించి భారీ ఎత్తున జన సమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు,వేసవి కాలం దృష్ట్యా సభకు హాజరయ్యే ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ,నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలనీ, సభకు హుజురాబాద్ నుండే కాకుండా పక్కన నియోజకవర్గాలైన

హుస్నాబాద్,మనకొండూర్ నియోజకవర్గం నుండి ప్రజలు వస్తున్నారనీ తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలో 5 గ్యారెంటీలను హామీలు అమలు చేశామని,ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలోపే ఉచిత బస్ సౌకర్యం మహిళలకు కల్పించమని తెలిపారు.మాట ఇచ్చాము అంటే మాట నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా ఆగస్టు 15 లోపు 2లక్షల రుణమాఫీ చేస్తానని తెలిపారు.ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోపు ఏకధాటిలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి మీరు చేయలేకపోయారు,అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపు చేసి చూపిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో మార్పు మొదలైయ్యింది,ఉద్యోగుల్లో మహిళల్లో,రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని చెప్తున్నారు.ప్రస్తుతం పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు గురించి మనం ఆలోచించాలి.ఒకరేమో 5ఏళ్లు ఎంపీగా ఉండి ప్రజాలకు చేసిన అభివృద్ధి శూన్యం.బీజేపి అభ్యర్థి బండి సంజయ్ చేసిన అభివృద్ధి చెప్పుకోక రాముడి ఫోటోతో ఓట్లు అడగాల్సిన దుస్థితి,దేవుడి పేరు మీద ఓట్లు అడుక్కునే స్థితికి దిగజారారు.స్కూళు ్ళ,కాలేజీ,కంపెనీ లు పార్లమెంట్ పరిధిలోకి తీసుకువచ్చింది లేదు.2009 లో ఎంపిగా ఉన్న పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి ఇంకా ప్రజల మధ్యలోమదిలోఉన్నాయి.

పాస్పోర్ట్సౌకర్యం,నవోదయ,గ్రామాల్లోబోర్స్,జమ్మికు ంట రైల్వే స్టేషన్ ఆధునీకరణలాంటి ఆనేక అభివృద్ధి పనులు చేశారు.బిఆర్ఎస్ అభ్యర్థి పరిస్థితి రాష్ట్రంలో కార్ షెడ్డుకు పోయినట్టే అభ్యర్థి కూడా ఇంటికి వెళ్ళలసిన పరిస్థితి వచ్చింది.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపి మాత్రమే.జూన్ 3 తారీఖున భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణం చేస్తారు.ఇక్కడున్న బీజేపీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.ఇలాంటి మాటలు బంద్ చేయాలి.భారీ మెజారిటి తో కాంగ్రెస్ పార్టీ గెలుపు.హుజురాబాద్ స్థానిక శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి కొంత సంస్కారంతో మాట్లాడితే బాగుండేది, మనిషి పెరిగిన ఇంకా నేర్చుకునేది చాలా ఉంధి.వ్యక్తిగతంగా విమర్శలు మానుకోవాలి.మీ పార్టీలో మిమ్మల్ని తిట్టుకుంటున్నారు.అధికారం పోయి,ప్రభుత్వం పోగానే ఆగం ఆగం అవుతున్నారు. మంత్రులపై అవాకులు చవాకులు పేలితే నియోజకవర్గంలో తిరగనివ్వం.పార్టీ అద్యక్షుడు వెంట ఉంటేనే అర్థం అయ్యింది మీ భవిష్యత్ ఎంటో అని మీరే అర్థం చేసుకోవాలి.డైలాగులతో ప్రజలను మభ్య పెట్టుడు ఆపండి. ఇటివల సోషల్ మీడియాలో ప్రజలలో ఉనికి పోతుంది అని జమ్మికుంట చేనేత కార్మికుల దగ్గరికి వెళ్ళి వీడియో తీసి పెట్టారు.మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జూలై నుండి సెప్టెంబర్ వరకు ఏందుకు చేనేత వారికి పాత బకాయిలుచెల్లించలేదు.కమలాపూర్40లక్షలు,హుజు రాబాద్ 60 నుండి 70 లక్షలు ఎందుకు కార్మికులకు చెల్లించకుండా కాలయాపన చేశారు.చేనేత కార్మికులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ. ఎలెక్షన్ కోడ్ అయిపోగానే వారికి రావాల్సిన బకాయిలను చెల్లిస్తాం.నిజం గడప దాటేలోపే అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది అంటే దానికి ఉదాహరణ బీజేపీ పార్టీ.హిందూ ముస్లిం మత విద్వేషణరెచ్చగొట్టివిడదీసిఓట్లుఅడుగుతున్నారు.ఎన్ని కల్లో 12 నుండి 14 వరకు ఎంపీ సీట్లను తెలంగాణాలోగెలుచుకోబోతున్నమనితెలిపారు.ప్రజల ు ఆలోచించి హుజురాబాద్ నుండి పెద్ద ఎత్తున మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

మీడియా సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటీ సమ్మిరెడ్డి,కాంగ్రెస్ నాయకురాలు వేముల పుష్ప లత, పూదరి రేణుక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి.ఎర్ర శ్రీనివాస్, సొల్లు బాబు, తవ్వటం రవీందర్, గూడపు సారంగపాణి, మోలుగురి సదానందం, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, సదానందం,మాజీ కాంగ్రెస్ పార్టీ యస్సిసెల్ జాయింటు కన్వీనర్ దొంత రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్, కుమార్, గూడూరి స్వామి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,సొల్లు బాబు, కొలిపాక శంకర్, సొల్లు దశరథం, ఆలేటి సుశీల, కడారి తిరుమల, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, మేకల తిరుపతి, గంటా కిరణ్ రెడ్డి, మల్లీశ్వరి,వలుగు తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, విష్ణు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థికి మద్దతు తెలిపిన చర్చి పాస్టర్లు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ :27

ఆనంద్‌బాగ్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న చర్చి పాస్టర్లతొ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రానున్న పార్లమెంట్ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలిపాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా క్రిస్టియన్ పాస్టర్లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ చర్చిలను రెగ్యులరేషన్ చేయాలని క్రిస్టియన్స్ కమిటీకి బిల్డింగ్ ఏర్పాటు చేయాలని క్రైస్తవుల సమాధుల కోసం స్థలము ఇచ్చేవిధంగాప్రభుత్వందృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు పిలిఫ్,ఇస్సాక్‌రాజు, సాధుజోషఫ్,మణి,సర్వనన్,శామ్యూల్,పద్మారావు,



జాన్ పాల్,బెన్ హార్,శ్రీనివాస్ రావు,ఆనంద్ రావు, స్వీటీ,నాయకులుబిబ్లాక్అధ్యక్షుడువెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతిష్ కుమార్,బి కే శ్రీనివాస్,సంతోష్ రాందాస్,జీడీ సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,పంజా



శ్రీనివాస్ యాదవ్,కన్నా,పార్థసారథి,సందీప్ గౌడ్, ఫరీద్,శ్యామ్ రావు పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఒకే ఒక్కడు తాళ్లపల్లి శంకర్ గౌడ్



జనసముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి,
దాసరి శ్రీనివాస్, ఏప్రిల్ 27

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో ప్రచారంలో దూసుకుపోతున్న ఒకే ఒక్కడు తాళ్లపల్లి శంకర్ గౌడ్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గత వారం రోజులుగా ప్రచారంనిర్వహిస్తున్నాడు.

ముఖ్యంగా జనం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో మరియు వారసంతలలో వెరైటీగా ప్రచారం నిర్వహిస్తున్నాడు.గత వారం రోజుల గా తాండూర్ ఐబి లోని కిరాణా సముదాయాలలో మరియు బుధవారం వారసంతలో వ్యాపారస్తులకు సంతకు వచ్చే మహిళలకి పిల్లలకి మగవారికి వివరిస్తూ ఎంపీ అభ్యర్థికి హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తూప్రచారంచేస్తున్నాడు.

నేడు 27/4/24 రోజున శనివారం సంతలో ప్రచారం నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టంపేట గ్రామానికి చెందిన జైన సాంబయ్య, సుభద్ర కాలనీకి చెందిన ముజ్జ ,రాజీవ్ నగర్ కు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయిల్ల స్వామి ,బుచ్చన్న ,స్వామి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత అభిమానించి అనుసరించాల్సిన నిజమైన హీరోలు భారత జవాన్లే

జనసముద్రం ఏప్రిల్ 27
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా



ఇండియా పాకిస్తాన్ బోర్డర్ రాజస్థాన్ లోని బద్మేర్ లో 48 డిగ్రీల ఎండలలో విధి నిర్వహణ లో ఉంటూ దేశ రక్షణ కోసం నడిరోడ్డుపై నే ఆహారం తీసుకుంటున్నభారతఆర్మీ మహిళా జవాన్లు.భారత యువత అభిమానించాల్సిన నిజమైన హీరోలు ఈ మన జవాన్లే అని దేశ పౌరులు కోరుతున్నారు.

## వెంకిర్యాల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించిన భక్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.27,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ శనివారము 27 -04- 2024 రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించువారు.చిలుగురాజు నీలమ్మ కీర్తిశేషులు చిలుగు రాజు సత్తయ్య గారి కుమారుడు చిలుగు రాజు కిషన్ అండాలు గారి కుటుంబం జీవన్ ఉమా శశాంక్ సంధ్యారాణి కోటల్ల నాగరాజు కోటల్ల ధ్రువన్ రాజ్ గార్లు వెంకిర్యాల గ్రామ వాస్తవ్యులు భగవంతుని దర్శించుకుని స్వామివారి సన్నిధానంలో అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమము నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిరా నారాయణరెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, ధర్మకర్తలు చెరుకు బాలరాజు గౌడ్,ఇటుకల శంకరయ్య, పొన్నపాండు,బూరుగుపల్లిచిన్న నరసింహ,లక్ష్మీనారాయణ చింతల సురేందర్ గ్రామ భక్తులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంగమహేష్,జంగ బుచ్చయ్య,చెరుకు కుమార్,బత్తిన్ రమేష్ గౌడ్,వట్టిపల్లి కుమార్,రాసాల బద్రి,సెలవేరు భాను,ఆరే ఇస్తారు తదితరులు పాల్గొన్నారు.అన్న ప్రసాదాల ఆర్గనైజర్ చెరుకు బాలరాజ్ గౌడ్ 9652722008.

# ట్రై కార్ ను నిర్వీర్యం చేసి గిరిజనులకు ద్రోహం చేసిన వైసిపి : లావు శ్రీకృష్ణదేవరాయలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.
గిరిజనులకు అభివృద్ధికి దోహదం చేసే ట్రైకార్ ను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి గిరి పుత్రుల కు అన్యాయంచేసిందనిఎన్డీఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్అభ్యర్థిలావుశ్రీకృష్ణదేవరాయలుఅన్నారు.
శనివారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన గిరిజన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు 60 శాతం కేంద్ర ప్రభుత్వా నితులతో నడిచి ట్రైకార్ ను నిర్వీర్యం చేసి గిరిజనులస్వయంఉపాధినిదెబ్బతీశారని ఆరోపించారు. గిరిజనుల యువతులకు పెళ్లి కానుకగా ఇచ్చే లక్ష రూపాయలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని తమ ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క గిరిజన యువతి కైనా సహాయం చేశారా అని ప్రశ్నించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా ఒక్క గిరిజనుడికిశిక్షణఇచ్చిఉద్యోగంకల్పించకపోవడంశో చనీయమన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనుల సంక్షేమం కోసం రద్దు చేసిన పథకాలను తిరిగి అమలు చేస్తామన్నారు .ఎన్డీఏ మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు 200 యూనిట్ల ఉచిత





విద్యుత్ అన్న హామీని వైసీపీ విస్మరించిందని గిరిజన తండాల్లో తప్ప మిగిలిన వారికి ఇచ్చేది లేదని మాట తప్పారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో టీచర్ పోస్టులు భర్తీకి 100% గిరిజనులతోనే భర్తీ చేయాలని టిడిపి ప్రభుత్వం జీవో నెంబర్ 3 అమలు చేసిందని ఆ జీవోను సుప్రీంకోర్టు కొట్టి వేస్తే కనీసం జగన్ ప్రభుత్వం అప్పీల్ కు వెళ్లకుండా గిరిజనులు పట్ల తమకున్న పక్షపాతాన్ని వెల్లడించారని విమర్శించారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడంతోపాటు ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులను సైతం భర్తీ చేయకుండా గిరిజనులు పట్ల తన మొండి వైఖరి ప్రవర్తించారని విమర్శించారు. ప్రభుత్వం గిరిజనులకు చేసే అన్యాయాలపై ప్రశ్నించిన అనేకమంది గిరిజన సంఘాల నాయకులపై దాడులు చేసి కేసులు నమోదు చేశారని తప్పుడు కేసులు పెట్టిన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధారు నాయక్, మొగిలి కల్లయ్య, కోట నాయక్, కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, వజ్రం నాయక్, పాండు నాయక్, రామాంజనేయరెడ్డి, వీరాస్వామి, అనిల్, చత్రి నాయక్, నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఎస్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 45వ డివిజన్లో సంకల్ప యాత్ర

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి అభ్యర్థి బడేటి చంటి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 27
జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ధ్వజమెత్తిన రెడ్డి అప్పలనాయుడు..
ఏలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బడేటి చంటి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు..శనివారం 45వ డివిజన్ పరిధిలోని గోకుల్ టీవీఎస్ షో రూమ్ వద్ద నుండి సంకల్ప యాత్రను ప్రారంభించిన బడేటి చంటి ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం,కొట్టు మనోజ్ తో కలిసి నిర్వహించారు.. కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఏలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గత వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు.. ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా సంకల్ప యాత్రలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు, బడేటి చంటి మాట్లాడుతూ అవినీతి లేని ప్రజాస్వామ్యం కావాలన్నా అవినీతి లేని అధికారులు రావాలన్నా ఈ కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.. సొంత కుటుంబాల మధ్య కలహాలు పెడుతున్న వైసీపీని ఈ ఎన్నికల్లో నామరూపాలులేకుండాచేయాలనిఆయన కోరారు..
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాదనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని అన్నారు.. విశ్వసనీయత నైతికత లేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో నాటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ రెడ్డి ఒకే ఒక్క ఛాన్స్ అనే





పదం ప్రజలకు వందేళ్ళ తరువాత కూడా మర్చిపోలేని అతిపెద్ద ప్రతికూల అనుభవాన్ని మిగిల్చిందన్నారు.. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుక పడడంతో పాటు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అనగదొక్కబడ్డారని, ఈ అయితే ఏందో ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన తరువాత 2024లో మరొక ఛాన్స్ అనే మాట వింటుంటేప్రజలవెన్నుల్లోమనకుపుడుతుందన్నారు.. నమ్మి ఒకసారి వైసీపీకి ఓటేస్తేనే రాష్ట్రం పరిస్థితి ఏంటోనని ఆలోచిస్తే సర్వత్ర వనికిపోతున్నారు.. అధికారమే లక్ష్యంగా గత ఎన్నికల్లో జగన్ రెడ్డి అనేక రకాలుగా అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకివచ్చిన తరువాత అవినీతి,అరాచకం, విధ్వంసం, కబ్జాలు, దోపిడీలతో ప్రజల జీవితాలను బ్రష్టు పట్టించారని ఆస్తుల కల్పన గురించి కనీస ఆలోచన లేకుండా 13 లక్షల కోట్ల అప్పుల మూటను ప్రజలు నెత్తిన గుదిబండ లాగా తగిలించిన ఘనత జగన్ రెడ్డికే చెల్లిందని ఈ సందర్భంగా తెలియజేశారు.. రానున్న ఎన్నికల్లో వైసీపీని నామరూపాలు లేకుండా చేయాలని ఆయన డివిజన్ ప్రజలను కోరారు..మే 13వ తేదీన జరుగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి గారిని, పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ గారిని గెలిపించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు, నాయకులు బోండా రాము నాయుడు, రెడ్డి గౌరీ శంకర్, వేముల బాలు, పవన్, ఎమ్.డి.ప్రసాద్, నిమ్మల రవి, జనపరెడ్డి తేజ ప్రవీణ్,కురెళ్ళ భాస్కర్, సాయి రామ్ సింగ్, వీర మహిళలు తుమ్మపాల ఉమా దుర్గ,కొసనం ప్రమీల, సుధా బత్తుల శ్రీదేవి, దుర్గా బి బి పలువురు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో డివిజన్ ప్రజలు హాజరయ్యారు..

# వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు





జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 27,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.
మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు . వారికి టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, మధుబాబు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చక అభివృద్ధి అనేది టీడీపీతోనే సాధ్యమని గ్రహించి టీడీపీ లోకి చేరుతున్నారని బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లవీడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డిండి మండల పర్యటన

**-కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై నిర్వహించు రోడ్ షో,ప్రచారంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**
**- బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు:- రాజినేని వెంకటేశ్వరరావు**



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27: డిండి:
నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు ఓటర్ల అభ్యర్తన కోసం ప్రచారంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని డిండి,చందంపేట నేరడుగొమ్ము మండలాలలో సోమవారం పర్యటించి ప్రచారం,రోడ్ షోలు నిర్వహిస్తున్నట్లు డిండి మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం 4-00 గంటలకు రోడ్డు షో,ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ హాజరవుతున్నారని తెలియజేశారు.కావున డిండి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్లు,గ్రామ మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శిలు,మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,రైతులు,పార్టీ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా రాజీనేని వెంకటేశ్వరరావు కోరారు.

## యాదగిరిగుట్టలో దర్శనం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం కొండపై కొబ్బరికాయలు అమ్మే షాపులో పనిచేస్తున్న యాదగిరి అనే వ్యక్తి భక్తులకు దర్శనం చేయిస్తానని చెప్పి 1500 రూపాయలు వసూలు చేసినట్లు ఆలయ అధికారుల దృష్టికి రావడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జర్నలిస్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణకి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలో శనివారం రోజున విశ్వకర్మ జర్నలిస్టు సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు పి లక్ష్మీనారాయణ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ మల్లేష్ కీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా.అనంతరం వారు మాట్లాడుతూ విశ్వకర్మ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయాలని ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాల ద్వారా స్కీముల ద్వారా విశ్వకర్మ జర్నలిస్టులకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.విశ్వకర్మ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,సీనియర్ జర్నలిస్టు



దాత్రాక్ దయాకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిగప్పుల శ్రీనివాస్,టీజేయూ సభ్యులు గడ్డమీ సత్యనారాయణ,శివ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతం గా ముగిసిన “గిరిజన ఆత్మీయ సమ్మేళన” కార్యక్రమం





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.
మాచర్ల లో వజ్రం నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శనివారం కొత్తపల్లి జంక్షన్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్డీయే ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో నియోజకవర్గం లోని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంవిజయవంతంగాముగిసింది. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సేవ చేస్తా..ఆశీర్వదించండి:వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి

జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 27 పుల్లల చెరువు:
వచ్చే శాసనసభ ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గా తాను పోటీచేస్తున్నానని,తనను ఆశీర్వదించాలని తాటిపర్తి. చంద్రశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు.
మండలంలోని గారపెంట,చెన్నపాలెం,పుల్లల చేరువులోని మెయిన్ బజార్,యాదవ్ బజార్ లలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామాల్లో ఇంటింటికి తిరిగి,ప్రభుతం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వైసిపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ,ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.ఆపథకాలుదేశానికేఆదర్శవంతమయ్యా యన్నారు.
ప్రభుత్వం విద్య,వైద్యం,పాఠశాలల అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టాడన్నారు.ఈ పథకాలు అమలు కావాలంటేజగన్మోహనరెడ్డిమళ్ళీముఖ్యమంత్రి కావాలన్నారు. వైసిపి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలన్నారు.ఎంపీ



అభ్యర్థిగా చెవిరెడ్డి.భాస్కర్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోవైసిపిరాష్ట్రకార్యదర్శి ఉడుముల.శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్ రాములు,వైసిపి నాయకులు భూమిరెడ్డి. సుబ్బారెడ్డి,జి.గోవిందరెడ్డి,కె.ఉమామహేశ్వరరెడ్డి,కె.జానకీ రఘు,గడ్డం సుబ్బయ్య, కోట్ల రమణారెడ్డి, ముద్దా వాసు, కుడుముల సుందర్రావు, డి హనుమంతరావు, హరి నాయక్, కంచర్ల దినేష్, సచివాలయం కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు,గారపెంటవైసీపీనాయకులుటి.శ్రీనివాస్,టి.చిన్ని,త ది తరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమికి, హారతులిచ్చి ఘన స్వాగతం పలికిన క్షత్రియలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ ఏప్రిల్ 27 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడ్ నియోజకవర్గంలో కోడూరు మండలం, సురపు రాజు పల్లి పంచాయతీ, ఎగువపల్లి, దిగువపల్లి, ఎస్ టి కాలనీ, అబ్బి రాజు గారి పల్లి, పందేటి పల్లి, పొట్టి రాజు గారి పల్లి, చంగల్ రాజు పల్లె, వి పి ఆర్ కండ్రిక, డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి గ్రామంలోని ప్రజలకు వివరించడం జరిగినది,
ఈ కార్యక్రమంలో, అనేకమంది క్షత్రియ పుత్రులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు, వీర అభిమానులు, గ్రామ ప్రజలు



గడపగడప వాళ్లకు స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పట్లవీడు లో జరిగిన జూలకంటి ఎన్నికల ప్రచారం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,
వెల్దుర్తి మండలం.
మండలంలోని పట్లవీడు గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పట్లవీడు గ్రామ ప్రజలు బాణాసంచా కాలుస్తూ బ్రహ్మారెడ్డి కి బ్రహ్మరథం పట్టారు. బ్రహ్మ రెడ్డి ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.